కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 1, మే 2026 | 16 పేజీలు

# ప్లాస్టిక్‌పై యుద్ధం..

- ప్లాస్టిక్ నిషేధానికి ఓ న్యాయవాది పోరాటం
- విద్యార్థులు యువతతో ప్లాస్టిక్ నిషేధ ప్రసారాలు
- సీఎం పిఎం చీఫ్ జస్టిస్లకు పోస్టులో కార్డులు
- ఎమ్మెల్యే ఎంపీలకు ప్లాస్టిక్ నిషేధించాలని ఉత్తరాలు
- క్యాన్సర్‌ను జయించిన న్యాయవాది
- ఇప్లాస్టిక్‌తో క్యాన్సర్ బారిన పడవద్దని పలు సూచనలు
- ప్లాస్టిక్ నిషేధానికి దానికి ప్రజలు సహకరించాలి
- ప్లాస్టిక్ నిషేధించాలని దీక్ష చేపడతాం



2లో

## కమీషనర్ల ఆకస్మిక బదిలీ..
## తెర వెనుక అదృశ్య హస్తం ఎవరిది..?

2లో

అంతర్గతంగా కదిపిన పావులు ఫలితాలనే ఇచ్చాయి




## ఐదు రాష్ట్రాలలో బిజెపికి
# అనుకూల ఫలితాలు

- కాంగ్రెస్ ఫెయిల్యూర్ గవర్నమెంట్
- బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ.. మే10న మోదీ సభ...
- తెలంగాణకు దిశా నిర్దేశం.. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బీజేపీ కి ఉన్న రిపోర్టు,అంచనాలకు అనుగుణంగా గణనీయ విజయాలు సాధిస్తుందని, అంచనాలకు మించిన ఫలితాలు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్ గణేష్ నగర్ బైపాస్ రోడ్డు ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలికేలా ఈ నెల 10న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు.

2లో










## మరో మెట్టు ఎక్కిన
# కొండగట్టు అంజన్న

- నీతి అయోగ్ దివ్య భారత్ లో కొండగట్టు అంజన్నకు చోటు
- దేశవ్యాప్తంగా ఖ్యాతిగాంచనున్న ఆలయం
- అరుదైన గౌరవం దక్కడంపై సర్వత్ర హర్షం



మల్యాల/ ప్రభాత వార్త : ఇప్పటికే కొండపై ఉన్న కొండగట్టు అంజన్న ఆలయం ఇప్పుడు మరో మెట్టు ఎక్కి అరుదైన స్థానం సంపాదించడ అంజన్న భక్తుల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది, దేశంలోనే వివిధ పర్యాటక ప్రాంతాలు, ఆలయాల కు సంబంధించిన ప్రాచుర్యంపై కేంద్రంనీతి అయోగ్ దివ్యభారత్ పేరుతో విడుదల చేసిన నివేదికలో తెలంగాణ లోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న జగిత్యాల జిల్లా మల్యాల

2లో



# ప్లాస్టిక్‌పై యుద్ధం..

### ప్లాస్టిక్ నిషేధానికి ఓ న్యాయవాది పోరాటం
### ప్లాస్టిక్ వాడొద్దని విస్తృత ప్రచారాలు
### విద్యార్థులు యువతతో  ప్లాస్టిక్ నిషేధ ప్రసారాలు
### సీఎం పిఎం చీఫ్ జస్టిస్లకు పోస్టులో కార్డులు
### ఎమ్మెల్యే ఎంపీలకు ప్లాస్టిక్ నిషేధించాలని ఉత్తరాలు
### క్యాన్సర్‌ను జయించిన న్యాయవాది
### ఇప్లాస్టిక్‌తో క్యాన్సర్ బారిన పడవద్దని పలు సూచనలు
### ప్లాస్టిక్ నిషేధానికి దానికి ప్రజలు సహకరించాలి
### ప్లాస్టిక్ నిషేధించాలని దీక్ష చేపడతాం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఓ న్యాయవాది ప్లాస్టిక్ నిషేధించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాడు. ఆ న్యాయవాది కి క్యాన్సర్ వచ్చి జేయించడంతో ఇతరులకు ప్లాస్టిక్తో క్యాన్సర్ బారిన పడవద్దని ప్లాస్టిక్ నిషేధిత ఉద్యమం చేపట్టారు. ప్లాస్టిక్ వాడవద్దని పట్టణంతో పాటు పలు గ్రామాల లో ప్రచారాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా గుల్లపేట గ్రామానికి  చెందిన నాగిరెడ్డి నారాయణరెడ్డి ,రాజేశ్వరి దంపతులకు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి జన్మించగా తండ్రి  ప్రభుత్వ ఉద్యోగి కాదా వృత్తిరీత్యా నిజాంబాద్ లో ఉండగా నిజామాబాదులోనే ఒకటి నుండి 10వ తరగతి వరకు అక్కడే చదువుకున్నాడు ఇంటర్ డిగ్రీ జగిత్యాల లో  డిగ్రీ ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో 1986 89 పూర్తి చేశారు .. 1990 93 అనంతరం వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో న్యాయవాద వృత్తి అభ్యసించాడు. 1993లో జగిత్యాలలో అడ్వకేటుగా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సేవాభావంతో గుల్లపేట గ్రామంలో స్కూల్లో విద్యార్థులకు అవసరమైన బుక్కు వెన్నులు భూట్లు సాక్సులు, విద్యార్థులకు ఆటలు పోటీలు ముగ్గులు పోటీలు నిర్వహించి గిఫ్టులు అందజేసేవాడు హై స్కూల్ పిల్లలకు బ్యాగులు పుస్తకాలు స్పోర్ట్స్ కు సంబంధించిన వస్తువులు క్రీడా ప్రాంగణం ఏర్పాటు పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు అనేక సేవా కార్యక్రమములు చేశాడు. అంతేకాకుండా 1,50,000తో విద్యార్థులకు ఆట వస్తువులు కొనిచ్చాడు. అలాగే కరోనా సమయంలో కరోనా సోకిన వారికి ఆహారం అందజేయడంతో పాటు గణేష్ కాలనీ సభ్యులలో కలిసి వారి సహకారంతో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో పేషెంట్లకు యాచకులకు స్వీట్లు , ఆహారం అందజేశారు. కాగా మధుసూదన్ రెడ్డికి ఆరోగ్యం బాగో లేకపోవడంతో 2025 మే 1న హైదరాబాద్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా  క్యాన్సర్ అని తేలింది ఎలాంటి భయాందోళనలు గురికాకుండా ధైర్యంతో ఉంటూ ప్లాస్టిక్ ను వాడవద్దని ఉపయోగించే వద్దని అందరికీ సలహాలు సూచనలు ఇస్తూ ప్లాస్టిక్ పై యుద్ధం ప్రారంభించాడు.  ప్లాస్టిక్ ను నిషేధించాలని సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని తీవ్రంగా ప్రచారం మొదలుపెట్టాడు.  తను అనారోగ్యం పాలవుతున్న ఇతరులకు ప్లాస్టిక్ తో  అనారోగ్యం పాలు కావద్దని, మూగజీవాలు అనారోగ్యం పాలు కావద్దని ప్లాస్టిక్తో ఎంత నష్టం జరుగుతుందోనని ప్రచారాలు మొదలుపెట్టాడు. ప్లాస్టిక్ వ్యర్థాలను దగ్ధం చేయడానికి సిద్ధమయ్యారు.  ప్లాస్టిక్ తో వాతావరణ కాలుష్యం మనుషులకు మూగజీవాలకు ఊపిరితిత్తులు చెడిపోవడం అనారోగ్యం కావడం అంతా ప్లాస్టిక్ ఉపయోగంతోనే వస్తుందని పూర్తిగా నిషేధించాలని ప్రచారం చేస్తున్నాడు. అంతేకాకుండా పాఠశాలల్లో కాలేజీలలో బిఈడి కాలేజీలో మెడికల్ కాలేజీలలో ప్రచార నిర్వహిస్తూ పోస్ట్ కార్డు లో మ్యాటర్ తయారు చేసి విద్యార్థుల అడ్రస్లు నమోదు చేసి సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చీఫ్ జస్టిస్ తో పాటు ఇండస్ట్రియల్ మినిస్టర్లకు పోస్ట్ కార్డులు పోస్టు ద్వారా పంపించి ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు అంతేకాకుండా తెలంగాణ 119 మంది ఎమ్మెల్యేలకు ఎంపీలకు ప్లాస్టిక్ తయారీని పూర్తిగా ఎత్తివేయాలని ఉత్తరాలు రాస్తున్నాడు. అంతేకాకుండా 2027 లో వచ్చే పుష్కరాలలో ధర్మపురి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడవద్దని దీంతో అనేక ంగా నష్టాలు జరుగుతాయని ప్రచారంతోపాటు కరపత్రాలు పంచుతున్నారు. ధర్మపురిలో ఇంటింటికి తిరుగుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించవద్దని దానితో ఎంత నష్టం వస్తుందోనని ముందు తరాల కి నష్టం జరగకుండా ప్లాస్టిక్కు ఉపయోగించవద్దని ప్రచారాలు చేస్తున్నారు..

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ తయారీ కేంద్రాలు మూసివేయాలి..  నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి న్యాయవాది



జగిత్యాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని సింగల్ యూజ్ ప్లాస్టిక్ తో ఎంతో హాని జరుగుతుందని వాతావరణ కాలుష్యంతో పాటు మనుషులకు క్యాన్సర్ రావడం మూగజీవాలకు తీవ్ర నష్టం జరగడం, భూమిలో పాతిపడితే ఎన్ని సంవత్సరాల కరగకపోవడం ప్లాస్టిక్కు దగ్ధం చేస్తే పొగతో ఊపిరితిత్తులు పాడుగావడం వాతావరణ కాలుష్యంతో జీవరాసులు తీవ్ర అనారోగ్యం పాలు కావడం వర్షాలకు పడకపోవడం ఇలా అనేక రకాల ప్లాస్టిక్ వినియోగంతో తీవ్ర నష్టాలు ఉన్నాయని వెంటనే తయారు చేసే ఫ్యాక్టరీలను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు ప్లాస్టిక్ నిషేధించకపోతే  త్వరలో దీక్ష చేపడతామని దీక్షకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని వేడుకుంటున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సింగిల్ ఈరోజు ప్లాస్టిక్ తయారీ ఫ్యాక్టరీలను వెంటనే మూసివేసి ప్లాస్టిక్ తయారీ కాకుండా చూడాలని ఇతర ప్రాంతాలలో వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముందు తరాల వారి భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ఉద్యమంలో పాల్గొని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ ఉపయోగించకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు

## కమీషనర్ల ఆకస్మిక బదిలీ..
## తెర వెనుక అదృశ్య హస్తం ఎవరిది..?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** పాలకప్రభుత్వాలు మారినప్పు డల్ల.. ప్రభుత్వ శాఖల్లో బదిలీలు.. మార్పులు, చేర్పులు.. అన్ని సర్వసాధరణమే. అయినప్పటికి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా మొదటి వరుసలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌ను హుజురాబాద్ మున్సిపాలిటీలో పట్టుమని ఆరుమాసాల క్రితం కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ముసబ్ అహ్మద్‌ను రాజకీయ పార్టీల నేతలు ఇరువురు మైనార్టీ అధికారులను పట్టుబట్టి ఆకస్మికంగా బదిలీ చేసిన సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలో చర్చానీయాంశంగా మారింది. జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మున్సిపాలిటీ పరిధిలో మౌళిక సదుపాయాల కల్పనకు పాలకవర్గాల అమోదంతో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి, అదే స్థాయిలో అన్ని వర్గాల ప్రజల సహాకారంతో నూటికి నూరు శాతం రెండు సంవత్సరాలు ఆస్తిపన్ను వసూలు చేసి 129 మున్సిపాలిటీలో జమ్మికుంట మున్సిపాలిటీని మొదటిస్థానంలో నిలిపి జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రానికి మున్సిపాలిటీ అంటే ఇలా ఉండాలి అన్న సంకేతాలు ఇచ్చిన అధికారిని చెప్పపెట్టకుండా బదిలీ చేయించారు. పట్టణంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో పలు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక జంక్షన్‌ల నిర్మాణం చేపట్టి జరుగుతుండగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు మార్పులు, చేర్పులపై మున్సిపల్ కమీషనర్‌పై అనేక మార్లు ఒత్తిళ్లు తీసుకువచ్చారు. వినకపోవడంతో కమీషనర్‌ను కంటిలో నలుసుగా భావించి ఆయనను తెరవెనుక బదిలీ చేయించడానికి ఈ ప్రాంత రాజకీయ నాయకులు అంతర్గతంగా కదిపిన పావులు ఫలితాలనే ఇచ్చాయి. మరికొంత మంది నేతలు పట్టణంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి మున్సిపల్ అనుమతుల కోసం ఆయనపై సంవత్సర కాలంగా చేసిన రాజకీయ ఒత్తిడిలు పనిచేయకపోవడంతో కమీషనర్ అయాజ్  బదిలీకి ప్రధాన అంశాలుగా మారాయి. ఇది ఇలా ఉండగా హుజురాబాద్ మున్సిపాలిటీకి కొత్తగా వచ్చిన సయ్యద్ ముసబ్ అహ్మద్‌ను రాజకీయ పార్టీల నేతలు పాలకవర్గంలోని కొంతమంది ఒత్తిడిలకు పలు పర్మిషన్ల కోసం ఆయన మొగ్గుచూపక 'పోవడంతో సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న ముసబ్ అహ్మద్‌ను బదిలీ చేయడంపై పట్టణంలో చర్చానీయాంశంగా మారింది. ఈ ఇద్దరు మైనార్టీ అధికారులను కట్టకట్టుకుని బదిలీ చేయించిన రాజకీయ నేతల కోసం ప్రజలు ఆరాతీస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే జమ్మికుంట ప్రాంతంలో గతంలో పనిచేసిన అధికారి గుట్టల మల్లిఖార్జునస్వామి ఇక్కడ ఎన్నో ఆరోపణలు ఎదుర్కోన్నారు. పనిచేసి పోయిన అధికారిని పట్టుబట్టి ఇక్కడికి బదిలీ చేయించుకున్న నేతలపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీకి బి కిషన్‌ను బదిలీపై తీసుకువచ్చారు. ఏదిఎమైనప్పటికి మున్సిపల్ కమీషనర్ల బదిలీల వెనుక.. అదృశ్య హస్తం ఎవరిది..? అన్న చర్చ సర్వత్ర జరుగుతుంది. జమ్మికుంటకు వచ్చిన పాత అధికారితో రేపు చేయించుకునే పనులపై ప్రజలు ఆరా తీస్తున్నారు.

## మున్సిపల్ నల్లా బిల్లుల డిజిటల్ గందరగోళం..!

### – కట్టిన బిల్లుల బుక్స్ గల్లంతు..?!
### ప్రజల్లో రేకెత్తిస్తున్న అనుమానాలు..!!
### – అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపల్ ఆదాయానికి లోటు
### – కలెక్టర్ జోక్యం చేసుకోవాలని పట్టణ ప్రజల ఆకాంక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నీటి (నల్లా) బిల్లుల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. సాధారణంగా ప్రతీనెలకు ఒక్క బిల్లు జారీకావాల్సి ఉండగా, అనేక ఖాతాల్లో సంవత్సరాల కొద్దీ బకాయిలను ఒకేసారి చూపించడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది.పట్టణ ప్రజల వేదన ఏమిటంటే.. 2016 నుంచే నల్లా బిల్లులను పూర్తిగా ఆన్లైన్‌లోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరుతున్నప్పటికీ, ప్రతీసారి రేపుచూస్తాం.. త్వరలో చేస్తాం..” అనే హామీలకే పరిమితమవుతున్నారే తప్ప, అమలుమాత్రం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ కాలంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు మారినా సమస్య యథాతథంగా కొనసాగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసలు సమస్య తీవ్రత ఇక్కడే స్పష్టమవుతోంది. వాస్తవానికి ఒకటి లేదా రెండు సంవత్సరాల బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఆన్లైన్ రికార్డుల్లో మాత్రం 2018 నుంచి నేటి వరకు బకాయిలుగా చూపించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## మరో మెట్టు ఎక్కిన కొండగట్టు అంజన్న

### నీతి అయోగ్ దివ్య భారత్ లో కొండగట్టు అంజన్నకు చోటు
### దేశవ్యాప్తంగా ఖ్యాతిగాంచనున్న ఆలయం
### అరుదైన గౌరవం దక్కడంపై సర్వత్ర హర్షం

**మల్యాల/ ప్రభాత వార్త :** ఇప్పటికే కొండపై ఉన్న కొండగట్టు అంజన్న ఆలయం ఇప్పుడు మరో మెట్టు ఎక్కి అరుదైన స్థానం సంపాదించడ అంజన్న భక్తుల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది, దేశంలోనే వివిధ పర్యాటక ప్రాంతాలు, ఆలయాల కు సంబంధించిన ప్రాచుర్యం పై కేంద్రంనీతి అయోగ్ దివ్యభారత్ పేరుతో విడుదల చేసిన నివేదికలో తెలంగాణ లోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కు అరుదైన స్థానం లభించింది, దేశ విదేశాలలో ఉన్న పర్యాటకులకు భక్తులకు పర్యాటక ప్రాంతాలు విశేషాలతో అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ పుస్తకంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే కేవలం కొండగట్టు అంజన్న ఆలయానికి మాత్రమే ఈ పుస్తకంలో గుర్తింపు ఇచ్చి చోటు లభించడం విశేషం!,ఇదిలా ఉండగా ఈ పుస్నక లో మొత్తం 498 పేజీలతో సమగ్ర సమాచారాన్ని రూపొందించగా, అందులో తెలంగాణ పర్యాటకానికి 9 పేజీలను కేటాయించగా కొండగట్టు అంజన్న ఆలయం ప్రాచుర్యంపై ప్రస్తావించారు, చారిత్రాత్మక చరిత్ర కలిగిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ విశిష్టతపై ఆలయంలో జరిగే జయంతి కార్యక్రమాలు దీక్షలు తదితర అంశాలపై పొందుపరిచి కొండగట్టు ఆలయంకు ఈ పుస్తకం లో గౌరవం లభించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### దేశ విదేశీ పర్యటనలకు ఎంతో ఉపయోగం
### కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి

కేంద్రం నీతి అయోగ్ దివ్యభారత్  పుస్తకంలో కొండగట్టు ఆలయంలో చేర్చడం పట్ల కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి తో పాటు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గురువారం వారు కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్రాలలో నెలల వారీగా పర్యటించే దేశ ,విదేశీ పర్యాటకులకు అవగాహన పెంపొందించుకోవడానికి ఏ సమయంలో ఎక్కడ దర్శించుకోవాలి సమాచారంతో నీతి అయోగ రూపొందించిన పుస్తకంలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం చోటు దక్కడం సంతోషకరమని, పర్యాటకులకు భక్తులకు ఇది ఎంతో ఉపకరిస్తుందని ఈవో అంజన రెడ్డి అన్నారు,

## ఐదు రాష్ట్రాలలో బిజెపికి అనుకూల ఫలితాలు

### కాంగ్రెస్ ఫెయిల్యూర్ గవర్నమెంట్.
### బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ.. మే10న మోదీ సభ...
### తెలంగాణకు దిశా నిర్దేశం..
### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బీజేపీ కి ఉన్న రిపోర్టు,అంచనాలకు అనుగుణంగా గణనీయ విజయాలు సాధిస్తుందని, అంచనాలకు మించిన ఫలితాలు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్ మ్మణ్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్ గణేష్ నగర్ బైపాస్ రోడ్డు ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష్ మ్మణ్ మాట్లాడారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలికేలా ఈ నెల 10న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో  భారీ బహిరంగ సభ  జరుగుతుందని తెలిపారు. చారిత్రక మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నిజస్వ రూపాన్ని బట్టబయలు చేసేలా మే 10న, "జనాగ్రహ సభ"ను నిర్వహించడానికి బిజెపి తెలంగాణ పార్టీ సన్నాహాలు చేస్తుందన్నారు.ప్రధాని మోదీ హాజరయ్యే ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతారని, ఇది తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే సభగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఆయన ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రాన్ని ఏ విధంగా నడపాలో అర్థం కాని స్థితిలో పాలన కొనసాగిస్తుందన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు విఆర్ఎస్ ఇచ్చారని విమర్శించారు. ఆ పార్టీ అవుట్ డేటెడ్ పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రప్రదమంగా  కరీంనగర్‌లో తొలి మేయర్‌గా బీజేపీ అభ్యర్థి గెలవడం ప్రజల్లో మార్పు సంకేతమన్నారు.



# కమలాపూర్‌లో ఎక్సైజ్ శాఖ టార్గెట్ దాడులు

సిండికేట్‌కు కొమ్ముకాస్తున్నారా?
గూడూరు, మర్రిపల్లిగూడెం వ్యాపారులపైనే ఎక్సైజ్ కన్నెర్ర
సిండికేట్ కుట్ర కోణమా?..
చట్టం అందరికీ సమానం కాదా?
కమలాపూర్‌లో ఎక్సైజ్ పక్షపాత ధోరణి
హాజరు నోటీసులతో భయాందోళన
నిష్పక్షపాత విచారణకు డిమాండ్

కమలాపూర్: ప్రభాతవార్త:



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ఎక్సైజ్ శాఖ ఇటీవల చేపట్టిన దాడులు తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా గూడూరు, మర్రిపల్లిగూడెం గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, యజమానులకు హనుమకొండ ఎక్సైజ్ కార్యాలయానికి హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ దాడుల వెనుక వైన్స్ సిండికేట్ ఒత్తిడి ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలోని ఆరు మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి గ్రామాలను తమలో తాము పంచుకుని వ్యాపారం చేస్తున్నాయని, బీర్‌పై 20 రూపాయలు, క్వార్టర్‌పై 15 రూపాయలు ఎంఆర్‌పీకి అదనంగా వసూలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ సిండికేట్ ఏర్పాటులో ఎక్సైజ్ శాఖకు చెందిన ఒక అధికారి పాత్ర కూడా ఉందనే విమర్శలు ఉన్నాయి. అయితే ఈ వ్యవహారం మలుపు తిరిగింది ఇటీవలే. మండలంలోని ఒక వైన్స్ యజమాని సిండికేట్‌కు భిన్నంగా వ్యవహరిస్తూ ఎంఆర్‌పీ ధరలకే మద్యం సరఫరా చేయడం ప్రారంభించాడు. దీంతో గూడూరు, మర్రిపల్లిగూడెం బెల్ట్ షాపుల యజమానులు ఆ వైన్స్ నుంచి మద్యం తెచ్చుకుని స్వల్ప లాభంతో, విక్రయాలు చేపట్టారు. ప్రజలకు తక్కువ ధరకు మద్యం అందడంతో ఆ షాపులకు గిరాకీ పెరిగింది. ఇది సిండికేట్‌కు మింగుడు పడలేదు. తమ అధిక లాభాలకు గండి పడుతుందని భావించిన మిగతా వైన్స్ యజమానులు ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారని, ఫలితంగానే ఎంఆర్‌పీకి అమ్ముతున్న గూడూరు, మర్రిపల్లిగూడెం షాపులపై దాడులు జరిగాయని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. "ఇన్నాళ్లూ అధిక ధరలకు అమ్మినప్పుడు పట్టించుకోని అధికారులు, ఎంఆర్‌పీకి అమ్మడం మొదలుపెట్టగానే దాడులు చేయడం ఏంటి? అధిక ధరలకు అమ్మితే తప్పు లేదు, ఎంఆర్‌పీకి తెచ్చి స్వల్ప లాభంతో అమ్మితే కేసులా?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులు చట్టవిరుద్ధమే అయితే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని షాపులపై ఒకేలా చర్యలు తీసుకోవాలి. కానీ ఎంపిక చేసిన రెండు గ్రామాలపైనే దృష్టి పెట్టడం, సిండికేట్‌కు లొంగి ఉన్న షాపులను వదిలేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ఎక్సైజ్ శాఖ చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. "దొంగలను వదిలేసి అమాయకులను వేధించినట్టు" ఉంది ఎక్సైజ్ శాఖ తీరు అని మండిపడుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, సిండికేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఎక్సైజ్ శాఖ సిండికేట్‌కు కొమ్ముకాస్తోందనే అపవాదును మూటగట్టుకోక తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## విద్యుత్ రంగంలో అలుపెరగని సేవలు

### -కురుకుంట్ల రామస్వామికి ఘనంగా వీడ్కోలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

గత 39 సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో రైతులకు, వినియోగదారులకు నిరంతర సేవలు అందించిన కురుకుంట్ల రామస్వామి పదవీ విరమణ సందర్భంగా సెస్ అధికారులు మరియు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. లైన్ ఇన్‌స్పెక్టర్‌గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఆయన, తన విధి నిర్వహణలో అంకితభావంతో వ్యవహరించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్లలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో సహచర సిబ్బంది ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రామ స్వామి సేవలను కొనియాడారు. పలువురు అధికారులు మా ట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగ కుండా, ముఖ్యంగా రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయన పడిన శ్రమ అభినందనీయమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సంస్థ ప్రతిష్టను పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. చివరగా, సెస్ అధికారులు మరియు తోటి ఉద్యోగులు రామస్వామిని శాలువాతో కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆయన శేష జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ అ ధికారులు, లైన్మెన్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## మనుషులంతా సమానులే.. ఐక్యతతోనే సమాజ వికాసం

### ఎస్సీ, ఎస్టీ జిల్లా మాజీ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి

### సబితం గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మనుషులంతా సమానులని, అందరూ కలిసిమెలిసి ఉంటేనే సమాజం బాగుంటుందని ఎస్సీ, ఎస్టీ జిల్లా మాజీ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని సబితం గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ నూనె సరోజ రమేష్ తో కలిసి కొంకటి లింగమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ సమాజంలో వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అయితే ఈ కార్యక్రమానికి పోలీస్, మెడికల్ వంటి కీలక శాఖల అధికారులు హాజరుకాకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం గ్రామంలో రెండు కులాల మధ్య జరిగిన గొడవను



ప్రస్తావిస్తూ ఆ వివాదం మరింత పెద్దది కాకముందే పోలీస్, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో శాంతియుత, సంతోషకర వాతావరణం నెలకొనేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి ్మ, అడ్వకేట్ నవీన్ బాబు, కట్కూరి సందీప్, రాజం కొంకటి, గ్రామ కార్యదర్శి, దళిత నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి భరోసా నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఉదారత

జూలపల్లి, ప్రభాతవార్త:

తెలుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన విజ్జిగిరి రాజేశ్వరమ్మ కుటుంబాన్ని నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో పరామర్శించి, వారికి అండగా నిలిచారు. వారిని ఓదార్చడమే కాకుండా తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకుంది. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్



కుమార్ పాల్గొని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు తమ సానుభూతిని తెలియజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామిని రాజేశ్వరమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజలు సైతం ఫౌండేషన్ చేస్తున్న ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## బాలుడు మృతి కి కారణమైన నిందితుడికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన దాసరి పోచయ్య కుమారుడు హరీష్ (వయస్సు సుమారు 7 సంవత్సరాలు) తేదీ 28.02.2021న కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా, ఉదయం సుమారు 11 గంటల సమయంలో శీబీ7 రహదారి పక్కన నడుచుకుంటూ వస్తున్నాడు. ఈ సమయంలో ధర్మారం నుండి లక్షెటిపేట వైపు వెళ్తున్న ఏ పి 01ఎక్స్3483 నంబర్ గల తుఫాన్ జీప్ డ్రైవర్ అబ్దుల్ జలీల్ , అబ్దుల్లా జలీల్ (వయస్సు 46 సంవత్సరాలు) అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి హరీష్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హరీష్ తలకు మరియు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై బాలుడి తండ్రి దాసరి పోచయ్య వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేశారు. సాక్షులను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి శ్రీ యేగి జానకి గారు (జే ఎం ఎఫ్ సికోర్టు, ధర్మపురి, జగిత్యాల జిల్లా) నిందితుడు అబ్దుల్ జలీల్‌ను దోషిగా తేల్చి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజేష్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కె. ప్రేమ్ కుమార్ (ఎస్ఐ, వెల్గటూర్), కె. రామ్ చందర్ రావు (సీఐ, ధర్మపురి – చార్జ్ షీట్ దాఖలు చేసిన అధికారి), సి ఎం ఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రాము, సి ఎం ఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## లారీని ఢీ కొన్న ట్రాలీ.. వలస కూలీ మృతి

### -11 మందికి తీవ్ర గాయాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధి లోని అల్గునూర్ బ్రిడ్జి రాజీవ్ రహదారి పై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని టా టా ఎస్ వాహనం వెనుకనుంచి ఢీకొంది. ఈ ఘటనలో టా టా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న బీహార్‌కు చెందిన మహమ్మద్ ఉజాలా (20) ప్రమాద స్థలంలో మృతి చెందారు. గాయపడిన 11 మందిని 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స కోసం తరలించారు. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన వలస కూలీలు ధర్మారాం మండలం కటికనపల్లిలో ఉంటూ పనులు చేసూకుంటున్నారు. కాగా గజ్వేల్ లో పని ఉండగా రెండు రోజుల క్రితం అక్కడికి వెళ్ళి బుధవారం రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో ఆగి ఉన్న లారీని టా టా ఏస్ వాహనం ఢీ కొంది. బీహార్ కు చెందిన ఉజాలా (20) ఘటన స్థలం లో మృతి చెందారు. వాహనం లో ప్రయానిస్తున్న 13 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎల్ యం డియా ఎస్ ఐ అన్వర్ ఆధ్వర్యం లో సిబ్బంది క్షత గాత్రులను చికిత్స నిమిత్తంకరీంనగర్ అస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమం గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## పెళ్లి రోజు.. పేదలకు సాయం

జగిత్యాల టౌన్. ప్రభాత వార్త:

పేదలకు సాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ విమల దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 24 మంది పేదలకు నూతన వస్త్రాలు, గొడుగులు, పాద రక్షలు అందచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావ్, నాయకులు సత్యనారాయణ, ఎం. డీ. యాకూబ్, నారాయణ, సయ్యద్ యూసుఫ్, , ఎం. డీ. ఎక్బల్, పబ్బా శివానందం, కుందేళ్ల మురళి, కండ్లే గంగాధర్, రెవిన్యూ యాకూబ్, రాధ , కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గడి స్థలాల రక్షణకు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు

**కోరుట్ల, ప్రభాత వార్త**

పురాతన గడి బురుజులు, కోనేరు వాటి స్థలాలు రక్షించాలని అక్కడ ప్రతి సంవత్సరం జరిగే విజయదశమి, బతుకమ్మ, గణేష్, మొహరం ఉత్సవాలు యదావిధిగా కొనసాగించాలని మరియు ఆ స్థలాల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అక్కడ మార్కెట్, ఆహ్లాదకరమైన పార్కు, మైసమ్మ, హనుమాన్ దేవాలయాల తో పాటు నిరంతరం ఎగిరే జాతీయ జెండా ఆవిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న ఉద్యమాలకు ఇన్ని రోజులు అక్కడ నిషేధం కొనసాగింది కానీ ఈమధ్య ప్రజల ఆస్తిని కాపాడాల్సిన మున్సిపల్ అధికారులు, అదే ఆస్తిని అక్రమాలకు వేదికగా మార్చిన ఈ ఘటనలో బాధ్యులైన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి తప్పిదం వల్ల నకిలీ దస్తావేజులతో అక్రమ వీఎల్టీలు వేసి ప్రజల ఆకాంక్షలను చెల్లాచెదురు చేసిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలని ఆ వీఎల్ టి లను రద్దు చేయాలని గత ఐదు రోజులుగా



చేసిన నిరసన దీక్షల అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులకు బిజెపి, బిఆర్ ఎస్ కౌన్సిలర్ లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మొదటి రోజు బీజేపీ కౌన్సిలర్లు తమ సంతకాలు చేసి పూర్తి మద్దతు ప్రకటించగా, గురువారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎం.డి. మోసిన్, పొట్ట సురేందర్, ఎం.డి. అబ్దుల్ హఫీజ్ బాబా, కొక్కెర వెంకటేష్, టేకుల శిరీష నరేష్, జాల మాధవి వినోద్, ఎలుగూరి శ్వేత కిరణ్ లు కూడా సంతకాల కార్యక్రమంలో పాల్గొని గడి బురుజు భూముల రక్షణకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వీఎల్టీల రద్దు కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని గడి బురుజు భూములు ఎవరి స్వంతం కాదు ఇది ప్రజల ఆస్తి.. ప్రజల హక్కు అని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గడి బురుజు భూములు ప్రజల ఆస్తి అని, అవినీతి దస్తావేజులతో వాటిని ఆక్రమించడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాపాడటానికి ఈ పోరాటాన్ని చివరి వరకు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, చింత భూమేశ్వర్, సుతారి రాములు, భూపెల్లి నగేశ్, షాహిద్ మహ్మద్ షేక్, కుంచెం శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## వెంకటేశ్వర దేవాలయం లో గోశాల నిర్మాణం

**కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త**



శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దేవాలయానికి అనుబంధంగా గోశాల నిర్మాణము చేయడము జరిగింది ఈ నిర్మాణము దాతల సహకారంతో చేయడం జరుగిందని దీనికి మన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అయినటువంటి శ్రీ జువ్వాడి నరసింగారావు భూమి పూజ చేశారు అనంతరం ఈరోజు గోశాల నిర్మాణము పూర్తి చేయడం జరిగిందని ఆలయ అధ్యక్ష,కార్యవర్గం తెలిపారు.

# మహిళా ఆక్రోష్ సమ్మేళనం

**కోరుట్ల, ప్రభాత వార్త**

పట్టణం లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నారి శక్తి వందన్ అదినియం మహిళ ఆక్రోష సమ్మేళనం నిర్వహించారు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం ముఖ్య అతిథి గా బెల్లంపెల్లి మాజీ శాసన సభ్యురాలు శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు, పుదారి అరుణ, జగిత్యాల బీజేపీ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి. ఐ.ఎం.ఏ తెలంగాణ రాష్ట్ర మహిళ విభాగం చెర్మెన్ డాక్టర్ స్వీతి అనూప్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసన సభ్యురాలు శ్రీదేవి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య చరిత్రలో 20 సెప్టెంబర్ 2023 ఒక మరుపురాని రోజు. సుమారు 76 ఏళ్ల నిరీక్షణ తర్వాత, దేశంలోని సగం జనాభాకు అంటే మన మహిళలకు... ఖినారీ శక్తి వందన్ అధినియంఖ ద్వారా చట్టసభల్లో సముచిత స్థానం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వచ్చిన ఈ చట్టం వల్ల... లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాల మహిళలకు కూడా అవకాశం కల్పించడం ద్వారా అందరికీ సమాన ప్రాధాన్యం ఇచ్చారు. అసలు ఈ మార్పు ఎందుకు అవసరమో ఒక్కసారి గమనిస్తే... 1952లో జరిగిన మొదటి ఎన్నికల్లో మహిళల



సంఖ్య కేవలం 4.4 శాతం మాత్రమే. ఎన్నో ఏళ్ల తర్వాత 2009 నాటికి అది కేవలం 10 శాతానికి మాత్రమే చేరింది. ఈ తక్కువ ప్రాతినిధ్యాన్ని మార్చడానికే ఈ చట్టం పుట్టింది.

మహిళల అభివృద్ధి కేవలం చట్టంతోనే మొదలవ్వలేదు. గత కొన్నేళ్లుగా వారి ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ఎన్నో అడుగులు పడ్డాయి. నేడు మహిళలు కేవలం పథకాల లబ్ధిదారులు మాత్రమే కాదు... దేశాన్ని నడిపించే శక్తులుగా మారారు. స్వచ్ఛ భారత్ ద్వారా కట్టించిన 12 కోట్ల మరుగుదొడ్లు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాయి. ఉజ్వల పథకం ద్వారా ఇచ్చిన 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లు వారిని పొయ్యి పొగ నుండి కాపాడి ఆరోగ్యాన్ని ఇచ్చాయి. అంతేకాదు... పీఎం ఆవాస్ యోజన ఇళ్లలో, గ్రామాల్లో 70 శాతం ఇళ్లు మహిళల పేరు మీదనే ఉన్నాయి. పట్టణాల్లో దాదాపు 90 లక్షల ఇళ్లకు మహిళలే యజమానులయ్యారు. జన్ ధన్ ఖాతాల్లో 32 కోట్లకు పైగా మహిళలవే ఉండటం చూస్తుంటే... ఆర్థికంగా వారు ఎంత బలోపేతం అయ్యారో అర్థమవుతోంది.

ఈరోజు దేశవ్యాప్తంగా ఉన్న పొదుపు సంఘాల ద్వారా సుమారు 3 కోట్ల మంది మహిళలు ఖిలఖ్ పతి దీదీఖిలుగా ఎదిగారు. ఇలా ఆర్థికంగా ఎదిగిన మహిళలు, ఇప్పుడు చట్టాలు చేసే సభల్లో కూడా ఉండాల్సిన అవసరం ఉంది. మన ఆడబిడ్డలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనంత వరకు... దేశ అభివృద్ధి పూర్తి కాదు. ఖినారీ శక్తి వందన్ అధినియంఖ కేవలం అధికారాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, నవ భారత భవిష్యత్తును మార్చే అద్భుత శక్తి. మహిళా సాధికారతే... వికసిత భారత్ నిర్మాణానికి అసలైన బలం అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో పిండేరు బాను ప్రియా మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దెపెల్లి శ్రీనివాసన్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మినారాయణ, మెట్ పెల్లి పట్టణ అధ్యక్షుడు ధోనికెలా నవీన్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, సుదవేణి మహేష్ గిన్నెల శ్రీకాంత్, మాడవేణి నరేష్ తులసి కృష్ణ, గుంటుక నాగరాజు మరియు కోరుట్ల !! మెట్ పెల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్ మరియు కౌన్సిలర్స్ మరియు నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాచాపూర్‌లో సివిల్ రైట్స్ డే వేడుక

**మేడిపల్లి :: ప్రభాత వార్త**



మండలంలోని మాచాపూర్ గ్రామంలో గురువారం సివిల్ రైట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు పలు సూచనలు చేశారు. యువత మత్తుకు దూరంగా, చెడు అలవాట్లకు బానిస లు కాకూడదన్నారు. సైబర్ మోసాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. యువత గ్రామాభి వృద్ధికి తోడ్పడాలని, గ్రామప్రజలకు దిశానిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పెటేరి. రోజా నాగరాజు, అరిప రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ మందిరంలో నరసింహ జయంతి వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామంలోని ఇస్కాన్ జగన్నాథ మందిరంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఆవిర్భావ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. హరినామ సంకీర్తనతో వేడుకలు ప్రారంభమై శ్రీ నరసింహ స్వామి యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరికథ హైదరాబాద్ ఇస్కాన్ అత్తాపూర్ ఆలయం అధ్యక్షుడు సచినందన్ హరి ప్రభు నరసింహ ఆవిర్భావం అవతరణ హిరణ్యకశిపుని చంపడం, భక్తులను కాపాడడం భగవద్గీత గురించి ప్రవచనం భక్తులకు తెలియజేశారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇస్కాన్ మేనేజర్ శ్రీ ప్రాణనాథ్ అమృత దాస్, రాధా గోపేశ్వరి దాస్, బలరామ్ ప్రభు, భక్తకన్న ప్రభు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# పోరండ్ల సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ సర్పంచ్ నక్క హరీష్ ప్రమాదవశాత్తు గాయపడగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారిని పరామర్శించారు. హరీష్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, ప్రముఖ నాయకులు బాల ముకుందం, మండల సర్పంచుల ఫోరమ్ ప్రతినిధి కట్ట రాజేందర్ ఉన్నారు. అలాగే సర్పంచులు



బొడ్డు దామోదర్, గుంటి రవి, నాయకులు అరె రవి, నాగిరెడ్డి గంగారెడ్డి, ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం, రంజిత్, మాజీ సర్పంచ్ శేఖర్, రాము, గంగాధర్ తదితరులు పాల్గొని సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

# హిందువులు ఐక్యమైతే దేశం శక్తివంతమైతుంది

అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్.






**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** హిందువులు ఐక్యమైతే దేశం శక్తివంతమైతుందని అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్ అన్నారు. మండలం లోని వేములకుర్తి గ్రామంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో రామాలయం ప్రాంగణం వద్ద హిందూ సమ్మేళనం జరిగింది. అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధ మనోహర్ దాస్, ముఖ్య వక్త ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు మచ్చ జోష్న శశిధర్, ప్రధానవక్త గ్రామీణ వికాస్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిన్నా సత్యనారాయణ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా ఆవు, దుడకు అర్చకులు అరుణ్ కుమార్ శర్మ అద్వర్యం పుజ జరిగింది. అనతరం అతిథుల స్వాగతం, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం, సభా వేదిక పైకి అతిథుల ఆహ్వానం లో బాగంగా మచ్చ జోష్న, జిన్న సత్యనారాయణ రెడ్డి కుంటుబ విలువలు, హిందులలో కుల బేదాలను మరిచి హిందూవు లందరు ఐక్యంగా జివించాలన్నారు. నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి క్యాన్సర్ నుంచి రక్షింపబడాలన్నారు. ఈసందర్భంగా భగవద్గీత ప్రచారకులు రాధ మనోహర్ దాస్ మాట్లాడుతూ దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం కొరకు హిందువు లందరూ ఐక్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ హిందూ సమ్మేళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ మన హిందూ ధర్మాన్ని కాపాడుకు నేందుకు ఇలాంటి కార్యక్రమాలును చేపట్లలని, హిందువులందరినీ ఐక్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగాలని, హిందూ సమాజాన్ని నేటి సమాజానికి యువత చెడు మార్గంలో వెళ్లకుండా హిందూ సమాజాన్ని కాపాడుకునేందుకు మన ముందున్న సవాల్లను ఎదుర్కొంటూ హిందూ దేశంగా గర్వంగా చెప్పుకునేందుకు ముందుకు సాగాలని సూచించారు. హిందూ సమ్మేలనం లో న్యువిజన్ స్కూల్ అధ్వర్యంలో చిన్నరులు అధ్యత్మిక సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.సమ్మెల సమితి అధ్వర్యం లో అతిథులను శాలువలతో పులామాలతో సత్కరించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హిందు సమ్మేళనం సమితి అధ్యక్షుడు కోటగిరి అశోక్, సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, హిందూ సమ్మెలన సమితి సభ్యులు అకు రాజేంధర్, రెడ్డవేన అజయ్, గుమ్మల తిరుపతి, కోటగిరి రమేష్, పుప్పాల వెంకటేష్, కోబ్బజి లక్ష్మి నర్సయ్య, అరె రమేష్, న్యావనంది నవిన్, కోంపెల్లి రాజం, బస వెంపల్లి మల్లేశ్, అందుగుల నాగేశ్, యువజనసంఘల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వం చేయూత

### టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు.



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా ప్రభుత్వం చేయూతని అందిస్తుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. మండలం డబ్బా గ్రామానికి చెందిన గుంటి భూమక్క కు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కును టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆయన నివాసంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతను అందిస్తుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి ఈ సహాయం అందుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో చికిత్స ఖర్చులు భరించలేని వారికి ఈ నిధి ద్వారా ప్రభుత్వం వెంటనే చేయూతనిస్తుందని తెలిపారు. లబ్ధిదారురాలు గుంటి భూమక్క కు ప్రభుత్వం అందించిన ఈ సాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూత్త నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి అమ్ముల పవన్, వినోద్, మిట్టపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి

### టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 42 మంది లబ్ధిదారులకు సుజిత్ రావు చేతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. పేదలకు చేదోడు వాదోడుగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, స్టేట్ ఫిషర్‌మెన్ జనరల్ సెక్రటరీ రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఏలేటి వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్, ఇబ్రహీంపట్నం యూత్ మండల అధ్యక్షుడు సాగర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ దీపక్, మామిడి శేఖర్ రెడ్డి, కల్లెడ గంగాధర్, మహేష్, పవన్, సమీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

### సీసీ కెమెరాల నిర్వహణ మనందరి బాధ్యత

### మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్

**రామగిరి ప్రభాతవార్త:**



నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని, సీసీ కెమెరాల నిర్వహణ మనందరి బాధ్యత అని మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ అన్నారు.గురువారం రామగిరి మండలం రామయ్య పల్లె (బుధవారం పేట) మెయిన్ రోడ్డు స్వర్గీయ శ్రీపాద రావు విగ్రహం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు అందిస్తా యని ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమనిప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని అన్నారు. నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పెద్ద పెద్ద నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**మల్లాపూర్ ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ను, ఎంపీడీవో జగదీష్ ను, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ని,ప్రెస్ మిత్రులను శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలిశెట్టి రవి, మండల గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం శరత్ గౌడ్, నాయకులు బండి లింగ స్వామి గౌడ్, కుంట రాజు గౌడ్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

## మెటుపల్లి కోర్టు జూనియర్ జడ్జి గా మాధవి

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



మెట్ పల్లి కోర్టు నూతన జూనియర్ సివిల్ జడ్జి గా వినుకొండ మాధవి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న నారం అరుణ్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు బదిలీ కాగా, ఖమ్మం జిల్లా మూడవ అదనపు కోర్టు మెజిస్ట్రేట్ గా పనిచేస్తున్న మాధవి మెట్ పల్లి కోర్టుకి బదిలీ పై వచ్చారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి మొక్క అందించి వారికి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, క్రీడా కార్యదర్శి నీరటి రమణ, జూనియర్ ఈసి మెంబెర్ మాలేపు సంధ్య రాణి, న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి, చైతన్య, సత్యనారాయణ,మన్నె గంగాధర్, పాల్గొన్నారు.

## మే డే పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని పొత్తూరు గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోహమాలి సంఘం కార్మికులతో 140 వసంతాల మే డే పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు గురువారం మాట్లాడుతూ హమాలీలకు జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒకే విధమైన ధరను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణయించాలని కోరారు.అమలు చెయ్యాలని,మే 1న ఏఐటీయూసీ కార్మిక భవన్ సిరిసిల్లలో జరిగే మే డే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో భూంపెల్లి భూంరెడ్డి,రాజయ్య,బాలయ్య, మొండయ్య, బీరయ్య,రాములు తర హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

ప్యాడీ క్లీనర్లు వినియోగించాలి

సన్నరకాలు,ఆయిల్ పామ్ సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్లపల్లి,ప్రభాతవార్త

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల పంటలకు మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి,పలు సూచనలు చేశారు.టార్పాలిన్లు,గన్ని సంచులు,నీటి వసతి,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి పరిశీలించారు.ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది, సన్న రకం వడ్లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.రైస్ మిల్లుల కేటాయింపుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని,కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు



వెళ్లాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్ లు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం సన్న బియ్యంతో సిద్ధం చేసిన భోజనం పెడుతున్నారని, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఆయిల్ పామ్ పంట దిగుబడి విక్రయానికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ఎన్నో లాభాలు ఉన్న సన్న రకం వడ్లు, ఆయిల్ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఈ పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు,మేనేజర్ నరసింహ,జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం,తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు,వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త అవగాహన కల్పించాలి

సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో తడి పొడి చెత్త వేరు పై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. రిసోర్స్ పార్క్‌లో నిర్వహించిన వేస్ట్ టు కంపోస్ట్ విండ్రో వర్మి కంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ తడి చెత్త సేకరణ నుండి కంపోస్ట్ తయారీ వరకు అనుసరించాల్సిన పద్ధతులపై సమగ్రంగా వివరించబడిందని అన్నారు. పట్టణాలను స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దరంలో పురపాలక సంఘ అధికారులది పారిశుధ్య కార్మికులది చాలా కీలకమైన పాత్ర అన్నారు . పారిశుధ్య నిర్వహణ అనేది ఒక రోజు తోనో ఒక నెల తోనో ఒక సంవత్సరం తోను అయిపోయే విషయం కాదని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం జరిగే ఒక ప్రక్రియ అని అన్నారు.ప్రభుత్వాలు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని కార్యక్రమాలు నిర్వహించిన ప్రజలు పూర్తిస్థాయిలో తడి పొడి మరియు హానికరమైన చెత్తలను వేరు చేస్తూ మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు ఇస్తూ బహిరంగ ప్రదేశాలలో చెప్పవేయడాన్ని పూర్తిస్థాయిలో అరికట్టినప్పుడు కచ్చితంగా పట్టణాలను పూర్తి స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు . అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలలో నిర్వహిస్తూ ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మున్సిపాలిటీల నుండి విచ్చేసిన కమిష నర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు , కంపోస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని గాలిపెల్లి గ్రామంలో గురువారం ప్రారంభమైన పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. తల్లికి కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలో జరిగిన పలు వివాహాల కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ రెడ్డి,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ప్రభాకర్ గౌడ్,నాయకులు గొడుగు తిరుపతి, దేవేందర్ రెడ్డి,గొడిశెల జితేందర్ గౌడ్,వెంకటేశం,రవీందర్ గౌడ్,ర్యాగటి రమేష్,శ్రీనివాస్,ఎర్ర ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కిషన్,నరేష్,రవీందర్ రెడ్డి,పిల్లి వేణు,వరుకోలు సంతోష్,పొన్నాల తిరుపతి,ముత్యం, నంది రాజు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయ కుడు బండారి శ్రీకాంత్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం పరామ ర్శించారు.శ్రీకాంత్ మృతి పార్టీకి,అతడి కుటుంబానికి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## గురుకుల విద్యార్థికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న మందాడి హని అనే విద్యార్థిని సొసైటీ గురువారం ఘనంగా సన్మానించింది.పదిలో 586/600 అత్యంత ప్రతిభ కనబరిచి సొసైటీ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది.విశిష్ట విజయాన్ని గుర్తిస్తూ గురు వారం సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ హైదరాబాదులో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా హనిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, గురుకుల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.మందాడి హని సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.ఇల్లంతకుంట పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులని మంత్రి అభినందించారు.

## చౌడాలమ్మ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వెల్జీపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించను శ్రీ చౌడాలమ్మ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణకు గురువారం యాదవ సంఘ సభ్యులు ఆహ్వానం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్,నాయకులు రాం ప్రసాద్ రెడ్డి,శంకర్ యాదవ్,స్వామి రెడ్డి,శ్రీనివాస్,ఆనంద్ యాదవ్,జక్కుల శ్రీనివాస్ యాదవ్,జూర రాజయ్య యాదవ్,చంద్రయ్య యాదవ్,జక్కుల సంతోష్ యాదవ్‌పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## కొత్తపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు లో భాగంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుధా రాణి, టీచింగ్ అసోసియేట్ లు పంటల నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట సాగులో ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకునే విధానాలను సవివరంగా వివరించారు.వరి పంటలో ఉన్న వివిధ రకాలు మరియు ప్రభుత్వ సబ్సిడీల గూర్చి మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ రైతులకు క్లుప్తంగా వివరించారు. పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల ఉద్యానవన అధికారి లోకేష్ పంట మార్పిడి ప్రాముఖ్యతను వివరించి, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో ఆయిల్ పామ్ క్లస్టర్ ఇంచార్జ్ హరీష్, ఏఈఓ అజయ్, సర్పంచ్ నాగపూరి బాలరాజ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ అజం లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీగాథలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామంలో గురువారము ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశాలు నిర్వహించారు. గృహ ప్రవేశాలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ముఖ్యఅతిథిగా పా ల్గొని లబ్ధిదారులకు సారె చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారని, పైరవీలకు ఎలాంటి ఆస్కారం లేదన్నారు. సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందని అందుకు నిదర్శనమే పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు సుద్దాల అనిత, గ్రామ శాఖ అధ్యక్షుడు బండెల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వేముల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పర్శ శ్రీనివాస్, గౌరినేని శ్రావణ్ రావు, వేముల యాద గౌడ్, కత్తుల బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మొబైల్ ఎక్స్ రే ద్వారా ఉచిత పరీక్షలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌కి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ల ఆదేశాల మేరకు స్థానిక వైద్యాధికారి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటైంది. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మి రాజం సహకారంతో మండలంలోని హైరిస్క్ గ్రామాల్లోని ప్రజల కోసం మొబైల్ ఎక్స్‌రే వాహనం ద్వారా పరీక్షలు నిర్వహించారు.దీర్ఘకాలిక దగ్గు,జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఎక్స్ రే తీసి వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్,వార్డు సభ్యులతో పాటు జైత్య, మహిపాల్,ఎక్స్ రే టెక్నీషియన్ బాలు,ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

## -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని వెంటనే తుమ్మిడి హెట్టీ వద్ద ప్రాజెక్టు నిర్మించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డిజగిత్యాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావుతో కల్సి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూఉత్తర తెలంగాణే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ప్రాణ హిత జలాలు వినియోగంలోకి తీసుకురావాలని కెసిఆర్ ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి తుమ్మడి హేటి వద్ద 152 మీటర్లు కు అంగీకరించకపోవడంతో ఆశించిన మేరకు నీరు లభ్యం అయ్యే మేడగడ్డ వస్దుమారు 300 టి ఎం సి లభ్యతతోపాటు8 నెలల పాటు నీరు అందుబాటులో ఉంటుందని మేడగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టారు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని గా మారింది.కేసీఆర్ ను దోషిగా నిలపాలని ఉద్దేశంతో మరమతు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ బి ఆర్ ఎస్ నాయకులు ప్రవీణ్ , ఐ ల్నేని సాగర్ రావు , గాజుల రాజేందర్ పాల్గొన్నారు

## పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను త్వరగా అందించాలి

### -ఎమ్మెల్సీ ఎల్. రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉమ్మడి కరీంనగర్ గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమీక్షా సమావేశంలో మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద ప్రజలు ఎదుర్కుంటున్నా సమస్యలను మంత్రిగారికి వివరించారు.. కనీస మౌలిక సదుపాయాలు అయినా మంచినీటీ వసతి, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్వహణ, రవాణా సౌకర్యం వంటి సదుపాయాలను కల్పించాలని కోరారు, నివాస ప్రాంతానికి సమీపంలో చెత్త డంపింగ్ యార్డు ఉండటం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆ డంపింగ్ యార్డు ను అక్కడి నుండి తరలించాలని కోరారు.అలాగే బీర్పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పెండింగ్ పనులకు నిధులు మరియు అటవీ శాఖ అనుమతుల పెండింగ్ అంశాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ల్యాండ్ క్లియరెన్స్ కు సంబంధించి అవసరమైన అనుమతుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని, రోళ్లవాగు ప్రాజెక్ట్ మిగతా పనిని త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్ ని ఆదేశించారు.

## శ్రీ శిరిడీ సాయి బాబా మందిరంలో సత్సంగ్ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం కృష్ణానగర్ లోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో సత్సంగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా నియమితులైన గట్టు సతీష్, వీరబత్తిని పద్మజ, గారలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కో ఆప్షన్ సభ్యులుగా నియమితులైన సతీష్, శ్రీలత, పద్మజ,శ్రీనివాస్, జంటలను పలువురు అభినందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, కడలి రామకృష్ణారావు, కంచికిషన్, యాదగిరి మారుతీరావు, తవుటు రామచంద్రం, ఆలయ అర్చకులు, సత్సంగ్ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ప్రత్యేక వేడుకలు

### -నవగ్రహ పూజా, సంతాన గోపాల హోమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవ వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశేష సంఖ్యలో భక్తులు నవగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే సంతాన గోపాల హోమ పూజా కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాలను అందజేసి ఆశీర్వాసనాన్ని అందజేశారు. విచ్చేసిన భక్తులకు అన్నవరపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక, నంబి రాం గోపాల చార్య, నంబి సత్యనారాయణ ఆచార్య, నంబి మధుసూదన్ ఆచార్య, నంబి నృసింహ ఆచార్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల రక్షణకు హద్దులు నిర్ణయించాలి

### జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు రవీంధర్



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం, సమీప మల్యాల మండల పరిధిలో ప్రభుత్వ భూములకు స్పష్టమైన హద్దులు నిర్ణయించకపోవడంతో ఆక్రమణలు పెరుగుతున్నా యని ఆర్‌టీఐ జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు వెంటనే హద్దులు నిర్ణయించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) లతకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములకు ఆనుకుని ఉన్న ప్రైవేట్ భూముల్లో కొంత భాగాన్ని ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా కొనుగోలు, అమ్మకాలు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాబోయే కొండగట్టు ఆంజనేయస్వామి పెద్ద జయంతి సందర్భంగా దేవస్థానంలో భక్తులకు తాగునీరు, చలువ పందిళ్లు, పార్కింగ్ వంటి మౌలిక వసతులను మెరుగు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఆర్‌టీఐ చట్టం అమలులో నిరక్ష్యం జరుగుతోందని, ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్పించిన ఆర్‌టీఐ దరఖాస్తులకు నెలల తరబడి సమాధానాలు ఇవ్వకపోవడం సాధారణమైందని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమయానికి సమాచారం అందించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన తన వినతిపత్రంలో కోరారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**పోలీస్ శాఖలో గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్ రావు ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# జగిత్యాల వార్త



## అటు విద్యాబోధన.. ఇటు ప్రజాసేవ

### విద్యార్థినిని ప్రోత్సహించిన మంగేళ ఉపసర్పంచ్

### 5000 రూపాయలు ప్రోత్సాహ బహుమతి అందజేత

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోల్వాయి గ్రామం పాఠశాల విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయుడు ప్రజాసేవలో ఉంటూనే విద్యాబోధనను వృత్తిగా చేసుకునీ ఒక గ్రామనికి ప్రజాప్రతినిధిగా, తన పాఠశాల విద్యార్థిని సాధించిన విజయానికి ముగ్ధుడై ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించి తన ఉదారతను చాటుకున్నారు. మంగేళ గ్రామ ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం.కొల్వాయి లోని అక్షర హైస్కూల్‌లో పార్ట్ టైం టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.అదే పాఠశాలలో చదువుతున్న లీ. హర్షిణి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 578/600 మార్కులు సాధించి బీర్పూర్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. తాను బోధిస్తున్న పాఠశాల విద్యార్థిని మండల స్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో సంతోషం వ్యక్తం చేసిన వీరేశం, ఆమెను అభినందిస్తూ 5,000 రూపాయల నగదును ప్రోత్సాహకంగా అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచర్‌గా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తనకు ఎంతో తృప్తి లభిస్తుందని తెలిపారు. హర్షిణి వంటి ప్రతిభావంతులు సమాజానికి ఎంతో అవసరమని, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి ,మండల విద్యాశాఖ అధికారి(ఎం ఈ ఓ) నాగభూషణం గారు ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజ్ కిరణ్ కళ్యాణ్,సుధీర్, సతీష్, విజయ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలంరూరల్ బాలపల్లి గ్రామంలో లబ్ధిదారులైన బేతి భూమారెడ్డి దంపతులకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు చేసిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు మంగళవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.అనంతరం నూతన గృహంలోకి ప్రవేశించిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారికి చీరను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలా పాలన సాగుతోందని కొనియాడారు.గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే,ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన పథకాలను ప్రవేశపెడుతున్నామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేదలకు ఎంతో ఊరటనిస్తున్నాయని పేర్కొన్నారు.బాలపల్లి గ్రామంలో ఇప్పటివరకు 40 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, నాయకులు బాల ముకుందం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కట్ట రాజేందర్, సర్పంచులు గుంటీ రవి,బొడ్డు దామోదర్,నాయకులు బొక్కల గంగారెడ్డి,కడ మహేష్,బి.చిరంజీవి,బోయ గంగాధర్,గుంటి గంగమల్లయ్య,చెట్టే మల్లేష్,మేడపట్ల సురేష్, గణేష్,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాల వినియోగం తగ్గించి, ప్రకృతిని రక్షించండి

### పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఏప్రిల్ 27 నుండి మే 23 మధ్య జరిగే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగాతక్కువ యూరియా వాడండి సాగు ఖర్చు తగ్గించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి సేంద్రియ వ్యవసాయ విధానంపై గ్రామగ్రామాన అవగాహన కల్పించనున్న శాస్రవేత్తలు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ 60 సంవత్స రాల వ్యవసాయ విశ్వ విద్యాలయంలో అనేక మంది శాస్త్రవేత్తలను పట్టభద్రులు తయారు చేయడమే కాకుండా నూతన వంగడాలు ఆధునిక పద్ధతుల పై పరిశోధనలు చేస్తున్నారు. అలాగే రైతుల వద్దకే శాస్త్రవేత్తలు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతుల వద్దకే శాస్త్రవేత్తలు వెళ్ళి అధిక దిగుబడి పొందడానికి అవసరమైన వంగడాలు , అధునాతన యంత్రాలు ,అవసరమైన ఎరువులపై అవగాహన కల్పిస్తున్నారు. నంగునూరు దగ్గర ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేసుకున్నాం. రైతులు పంట మార్పిడి చేసుకొని ఆయిల్ ఫాం సాగు చేయాలి. ఆయిల్ ఫాం లో అధిక లాభాలున్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు చెప్పే మంచిని ఇతర రైతులతో పంచుకొని అధిక దిగుబడి సాధించాలి.రైతులు చైతన్యవంతం కావాలి. ఔత్సాహికమైన రైతులకు శిక్షణ ఇవ్వడం వల్ల ఊరు మొత్తం మారుస్తారు. గతంలో వైఎస్సార్ హయాంలో ఆదర్శ రైతు వ్యవస్థ ఉండేది. ఇప్పుడు కూడా ఆదర్శ రైతులకు శిక్షణ ఇచ్చి సాంకేతిక వ్యవసాయ మార్పులు బయట గ్రామీణ ప్రాంతాల రైతులు చేరాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యూనివర్సిటీ శాస్త్రవేత్తలు స్వయంగా మన గ్రామాల్లోకి వచ్చి రైతులకు అవగహన కల్పిస్తున్నారు. సేంద్రీయ ఎరువులు పంటలకు ఉపయోగించాలన్నారు. రసాయన ఎరువుల వల్ల అధిక దిగుబడి కాకుండా మన ఆరోగ్యాలు దెబ్బతింటాయి. అందుకే ప్రతి ఒక్క రైతు శాస్త్రవేత్తల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని వారి సూచనల వల్ల అధిక దిగుబడులతో పాటు ఆరోగ్యకరమైన పంటలు పండించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డా ఝాన్సీ రాణి డీన్ ఆఫ్ అగ్రికల్చర్, పిజెటి ఏయు, హైదరాబాద్, వ్యవసాయ పరిశోధన సహా సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలస డా ఎస్. హరీష్ కుమార్ శర్మ, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా రాంప్రసాద్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా హరికృష్ణ బి, శాస్త్రవేత్త డా కె మదన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి, ఉద్యానవన అధికారిని మంజు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సి విద్యార్థులను సన్మానించిన సర్పంచ్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ఎస్సెస్సి ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లోని విస్డం స్కూల్ విద్యార్థిని జగ్గాని అశ్రీక 540/600, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొండాబత్తిని సమన్వితలు 529/600 మార్కులు సాధించటం పట్ల విద్యార్థులను అభినందించిన గ్రామ సర్పంచ్ కొంకటి మోనిక, ఉపసర్పంచ్ కాసర్ల హరీష్ విద్యార్థులను శాల్వాతో సన్మానించారు.వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మండలంలో మంచి పేరు తెచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ మేధావి జూనియర్



## రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన అచీవర్స్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గత నెలలో నిర్వహించినటువంటి ఎస్.ఆర్.ఎఫ్ ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి పరీక్షలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 3,4,6ర్యాంకులు సాధించి సత్తా చాటారనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులలో వి. సమన్విత్, కే.సాయికృష్ణ, కె.విహాన్ రెడ్డి లు ఉన్నట్లు తెలిపారు.ఇవే కాకుండా జిల్లా స్థాయిలో కూడా దాదాపు 11 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించడం జరిగిందనీ తెలిపారు. ర్యాంకులు సాధించిన వారిలోపి. సాత్విక,జి. జాహ్నవి,ఎస్. తస్వీర,ఎల్. మధుమిత,బి. రిషిక, కె.వరణ్య,ఎం. అర్షిత్ రెడ్డి,జి. దేవాంశ్ రెడ్డి, బి. మహిరాహుల్ ,ఎం. నివిన్ సాయి , బి. శ్రీక్ సాయిఎల్. మధుమిత,ఎ. వినూత్నలుఉన్నట్లు పేర్కొన్నారు..వీరికి బుధవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం చేశారన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవిలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అల్ఫోర్స్ మహిళా కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ 40 మందికి ఉద్యోగాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఖిగ్రాడ్ గురు ఇన్నోవేషన్స్ఖి కంపెనీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతమైందనీ ఒక ప్రకటనలో కాలేజీ యాజమాన్యం పేర్కొంది. విద్యార్థినుల నైపుణ్యాలను పరీక్షి ంచేందుకు నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 150 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.గ్రాడ్ గురు సంస్థ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ మిస్ ఆర్తి చౌదరి, మేనేజర్ వినయ్ లు, విద్యార్థినులకు రెండు దశల్లో పరీక్షలు నిర్వహించారు. మొదటగా గ్రూప్ డిస్కషన్, అనంతరం వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల ప్రతిభను అంచనా వేశారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థినులను ఖిబిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ఖి హోదాకు ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థినులకు వారి ప్రతిభ ఆధారంగా వార్షిక వేతనం రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు లభిస్తుందని కళాశాల కరస్పాం డెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే తమ లక్ష ్యమని, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలతో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, టి.పి.ఓ,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## కరీంనగర్ వార్త

## ఐదు రాష్ట్రాలలో బిజెపికి అనుకూల ఫలితాలు

### కాంగ్రెస్ ఫెయిల్యూర్ గవర్నమెంట్. బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ.. మే10న మోదీ సభ... తెలంగాణకు దిశా నిర్దేశం... రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బీజేపీ కి ఉన్న రిపోర్ట్స,అంచనాలకు అనుగుణంగా గణనీయ విజయాలు సాధిస్తుందని, అంచనాలకు మించిన ఫలితాలు వస్తాయని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ



అధ్యక్షుడు డాక్టర్ లక్ష ్మణ్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్ గణేష్ నగర్ బైపాస్ రోడ్డు ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష ్మణ్ మాట్లాడారు.తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలికేలా ఈ నెల 10న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. చారిత్రక మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసేలా మే 10న, "జనాగ్రహ సభ"ను నిర్వహించడానికి బిజెపి తెలంగాణ పార్టీ సన్నాహాలు చేస్తుందన్నారు.ప్ర పధాని మోదీ హాజరయ్యే ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతారని, ఇది తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే సభగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఆయన ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రాన్ని ఏ విధంగా నడపాలో అర్థం కాని స్థితిలో పాలన కొనసాగిస్తుందన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు విఆర్ఎస్ ఇచ్చారని విమర్శించారు. ఆ పార్టీ అవుట్ డేటెడ్ పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రప్రదమంగా కరీంనగర్‌లో తొలి మేయర్‌గా బీజేపీ అభ్యర్థి గెలవడం ప్రజల్లో మార్పు సంకేతమన్నారు.

## పదిలో టెన్ టైమ్స్ సెంచరీ పాస్...

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలోని నేదూ నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 201617 నుండి 2026 వరకు వరుసగా పది సార్లు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండల స్థాయి లో రికార్డు సాధించినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు చీటి లక్ష ్మణ్ రావు తెలిపారు.ఈ సందర్బంగా విద్యార్థులను సర్పంచ్ లు, లక్ష్మి ్మ కొమురయ్య చంద్రారెడ్డి, ఏ ఏ పీ సీ చైర్మన్ మంగ శాలువా తో ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులను విద్యార్థులను అభినదించారు.



# నేటి నుండి విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభం...

## ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు...

## ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

వినియోగదారులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుండి 7 వరకు వారం రోజుల పాటు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 సర్కిళ్లలో విద్యుత్ భద్రత వారోత్స వాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు . గురువారం కరీంనగర్ సర్కిల్ హుజురాబాద్ డివిజన్ లోని సింగాపూర్ సబ్ స్టేషన్ లో ఓ!!యం సిబ్బంది సమక్షంలో విద్యుత్ భద్రతపై రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఓ!!యం అనంతరం ఆయన సిబ్బంది తో మాట్లాడుతూ విద్యుత్ భద్రత పరికరాలు ధరించి పనులు చేస్తున్నారా అడిగి తెలుసుకున్నారు . వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లైన్ల నిర్వహణా విధిగా చేపట్టాలని కోరారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 18 సర్కిళ్లకు నియమించిన నోడల్ అధికారులు విస్తృతంగా వినియోగదారులకు, రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి, సమావేశాలు నిర్వహించి విద్యుత్ భద్రత పై పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ వినియోగంలో నిరక్ష్యం, అజాగ్రత్త, ఆలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు. విద్యుత్ ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను వివరించారు. నిరక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం, పాడైన నాసిరకం, అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, తడి చేతులతో స్విచ్‌లు, పరికరాలు ఆపరేట్ చేయరాదన్నారు. గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలని, మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలన్నారు. చిన్నపిల్లలను విద్యుత్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలి

**రైతులకు ప్రత్యేక జాగ్రత్తలు:**

రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలని, తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదన్నారు. విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు, లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి అవగాహన కార్యక్రమాలు విసృతం చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయడం వాల్ పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని వరుణ్ అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. "విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నపాటి నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రజలు జాగ్రత్తలు పాటించి, ఎలాంటి ప్రమాద సూచనలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు. 24/7 పనిచేసే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్ ఈ ఆర్ రవీందర్, డి.ఈ లు లక్ష్మా రెడ్డి, చంద్రమోళి, అనిల్ కుమార్, ఏ .డి. ఈ శ్రీనివాస్, ప్రశాంత్, ఏ.ఈ రమేష్ ఓ!! యం సిబ్బంది పలువురు పాల్గొన్నారు .



# రైతన్నలకు తీపి కబురు:

## ఆన్‌లైన్ ట్రక్ షీట్, జీపీఎస్ విధానం రద్దు

## కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్..

కమలాపూర్: ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ట్రక్ షీట్, జీపీఎస్ విధానాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు, అందరు కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతుల కష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. రైతులకు ఇబ్బందిగా మారిన ఈ కొత్త విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, విక్రయాలు సులభంగా జరిగేలా మాన్యువల్ ట్రక్ షీట్ విధానాన్ని మళ్లీ అమలులోకి తెచ్చింది. జీపీఎస్ నిబంధనను కూడా పూర్తిగా ఎత్తివేసింది. "రైతే రాజు" అని నమ్మే ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి సమస్యను పరిష్కరించింది. ఇకపై ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని పాత విధానాన్ని పునరుద్ధరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున, రైతుల పక్షాన మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.



# జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి.

.ఇల్లందకుంట, ప్రభాతవార్త :

జనగణన 2027లో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని మండల గ్రామ సర్పంచ్ ధార సురేశ్ పిలుపునిచ్చారు. గురువారం. జనగణన సమావేశంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది గణన



ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరాలను సమగ్రంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జనగణనను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరు చురుకుగా పాల్గొనాలని, జనగణన బృందానికి వివరాలు నమోదు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల తహసీల్దార్ భాస్కర్, మండల విద్యాధికారి కొర్ర రాములు నాయక్, ఫీల్డ్ ట్రైనర్స్ కోట శ్యామ్ కుమార్, కుమార స్వామి మరియు మండల ఏ.ఎస్.ఓ గోపు అశోక్, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు సాంకేతిక సహాయకులు దేవేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు...

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటి పల్లె గ్రామములో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలను ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి భక్తులు తలవచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య వందలాదిగా తరలివచ్చిన భక్తులు అర్చనలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకొని, స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# వావిలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.....

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం మద్దతు ధరలు పొందాలి.....

## జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభ్నుత్వ నిర్ణయించిన మద్దతు ధరలు పొందాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందం అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో



గల మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ ఉప సర్పంచ్ సతీష్ వార్డ్ మెంబర్లు సహకార సంఘం సెంటర్ ఇన్చార్జి ఆదిత్య రావు రైతులు హమాలీలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ లో గురువారం 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో, టీఎల్ఎఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ, వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## రైతుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్తాం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ, రైతుల పక్షాన నిలుస్తూ సంఘ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచేందుకు ముందుకు సాగుతామని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి నీ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చి, నేడు హామీలను మరిచి రైతులను అంధకారంలోకి నెట్టివేసింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తప్ప, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతాంగ సమస్యల పట్ల రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలపై బిజెపి పక్షాన ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.

## పది ఫలితాలలో అక్షర హై స్కూల్ టాప్ మార్కులతో ప్రభంజనం

రామడుగు, ప్రభాతవార్త :



నిన్న ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో మండలం లోని గుండి గోపాలరావుపేట అక్షర హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని .కొలిపాక మధుమిత 589 మార్కులు, ఎగుర్ల హర్షిని 586 మార్కులు, శ్రీరామోజు శ్రీజ 581 మార్కులు, మ్యాదరపు నీతవచన్ 574 మార్కులు సాధించారని కరస్పాండెంట్ మునిందర్ తెలిపారు..మొత్తం 105 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100% వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.వీరిలో 550 పైన 24 మంది విద్యార్థులు, 500 పైన 69 విద్యార్థులు మార్కులు సాధించారని ,589 మార్కులు చొప్పదండి నియోజకవర్గ స్థాయిలోనే టాప్ మార్కులు అని, అవి సాధించిన కొలిపాక మధుమిత ను కరస్పాండెంట్ మినుకుల మునీందర్,డైరెక్టర్ మినుకుల రాధ,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.ఇంతటి ఘనవిజయం సాధించడానికి కృషి చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి మేనేజిమెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రతిభ చాటిన సరస్వతి విద్యార్థులు

రామడుగు, ప్రభాత వార్త :

మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటినట్లు స్కూల్ హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. నిట్టు సంజన 568 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలవగా అన్నామల శృతి 565, నెల్లి ఐశ్వర్య 559, మొగుళ్ల పూజిత 559, పెరుమాండ్ల భువనచందన 557, బొల్లబత్తిని అక్షిత్ 551 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 26 మంది విద్యార్థుల్లో 20 మంది 500ల మార్కులకు పైగా సాధించారని, తమ స్కూల్ విద్యార్థులు ఏటా పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత పొందినట్లు వివరించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.



## నారాయణపూర్ లో పౌరహక్కుల దినోత్సవం

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం అనేది నిషేధించడం జరిగిందని సమాజంలో పౌరులు అందరూ సమానమేనని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని, పౌరులు చట్టాల పట్ల అవగాహన పెంచుకొని అనుగుణంగా నడుచుకోవాలని ఆలయాల్లో ప్రవేశ విషయంలో వివక్ష చూప వద్దని అలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టరీత్యా నేరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ బాబా లక్ష్మీ మధు, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ధమ్మని రామ్, ఎస్సై వంశీకృష్ణ, అంబేద్కర్ సంఘ నాయకులు ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం తగదు

### స్థలం కేటాయింపు పై జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి

### మే 15 లోపు కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయింపు చెయ్యాలి

### బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



విద్యార్థుల భవిష్యత్ తో నాయకులు చెలగాటం ఆడడం సరికాదని, తక్షణమే కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ, కేంద్రియ విద్యాలయాలను మంజూరు చేసిందన్నారు. కోరుట్ల లో ఏర్పాటూ చేసిన నవోదయ విద్యాలయం ఏర్పడి, ఏడాది కాలం పూర్తయ్యిందని గుర్తు చేశారు. కానీ జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో వాలంతరి లో స్థలం 10 ఎకరాలు కేటాయించడం ఎందుకు ఇబ్బంది అవుతుందో స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో తెలియని నాయకులు, అభివృద్ధి కోసం పార్టీ మారిన నాయకులు, అభివృద్ధికి చిహ్నంగా నిలిచే కేంద్రియ విద్యాలయంకు స్థలం కేటాయించడంలో ఎందుకు తాత్సరం చేస్తున్నారని శ్రావణి ప్రశ్నించారు. నిజామాబాద్ లోని కలికోట లో ఎప్పుడో స్థలం కేటాయింపు జరిగిందని, వనపర్తి లో స్థలం కేటాయింపు జరిగిన జగిత్యాలలో ఎందుకు స్థల కేటాయింపునకు నిరక్ష్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం, మంత్రులను కలిసి అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే గారూ, ఫోటోలు, ప్రెస్ మీట్ లు పెట్టి ప్రచారం చేసుకోవడం మానుకోవాలని, పనిచేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని శ్రావణి హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్ తో స్థానిక ఎమ్మెల్యే ఆడుకుంటున్నారని, స్వార్థం, స్వలాభం కోసం ఎమ్మెల్యే ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయంలో నిరక్ష్యం పై జిల్లా మంత్రి తక్షణమే స్పందించాలన్నారు. జిల్లా అభివృద్ధి గురించి గాని, జిల్లా ప్రజల గురించి గానీ, జిల్లా విద్యార్థుల భవిష్యత్ పై మంత్రికి కనీసం బాధ్యత లేదా అని శ్రావణి ప్రశ్నించారు. కేంద్రియ విద్యాలయం స్థలం కేటాయింపు విషయం పై నాయకుల చిత్తశుద్ధి లోపమా? లేదా లోపాయికారి ఒప్పందమా అనేది అనుమానం కలుగుతుందన్నారు. కేంద్రియ విద్యాలయానికి స్థలం కేటాయింపు చేయాలని, ఏ పార్టీలో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యేని, జిల్లా మంత్రిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని, మే 15 లోపు స్థలం కేటాయింపు జరగకపోతే, మే 15 న జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట కేంద్రియ విద్యాలయం కు స్థలం కేటాయించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి నిరాహార దీక్ష చేపడతారు. విద్యార్థుల భవిష్యత్ కు భారతీయ జనతా పార్టీ ఎంత దూరం అయినా వెళ్తామని హెచ్చరించారు. కేంద్రియ విద్యాలయం రావడం కేవలం విద్యార్థుల భవిష్యత్ కోసం మాత్రమే కాదని, ఈ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కాబట్టే కేంద్రియ విద్యాలయం ప్రాధాన్యత, విద్యార్థుల భవిష్యత్, ప్రాంత అభివృద్ధికై తప్పనిసరిగా నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్,42వ వార్డ్ కౌన్సిలర్ మిమ్మల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్,జిల్లా కార్యదర్శి పాత రమేష్,పూదరి శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, గట్టిపల్లి జ్ఞానేశ్వర్,పవన్ సింగ్,రవితేజ,గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు ఆలయ సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి, ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు శ్రీ స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొన్నారు,

## తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మొట్టమొదట సెన్సస్ నమోదు

### అడిషనల్ జిల్లా సెన్సస్ అధికారి కృష్ణారావు

చొప్పదండి, ప్రభాతవార్త:



తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి సెన్సస్ నమోదు ప్రక్రియ చేపట్టినారని అడిషనల్ జిల్లా సెన్సస్ అధికారి వి. కృష్ణారావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ ఆధ్వర్యంలో సెన్సస్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ అధికారి వి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సెన్సస్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సెన్సస్ నమోదు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని, ఈ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగా వచ్చే పది సంవత్సరాలు పాలసీ మేకింగ్ చేయవచ్చని ఆయన తెలిపారు. అందుకే ఈ సెన్సస్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని అలాగే ప్రజల కు స్వీయ నమోదు ప్రక్రియ గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ డి ప్రశాంత్, టి పి ఒ తిరుపతమ్మ, జూనియర్ సహాయకులు పి రవీందర్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకై దరఖాస్తుల స్వీకరణ

చొప్పదండి,ప్రభాతవార్త:

పురపాలక సంఘం చొప్పదండి పరిధిలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిమిత్తం గురువారం దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. 13 దరఖాస్తులను స్వీకరించామని, అందులో నాలుగు దరఖాస్తులు గతంలో వార్డు సభ్యులు, కౌన్సిలర్లు గా పనిచేసిన అనుభవజ్ఞులు ఉండగా 9 దరఖాస్తులు మైనార్టీ కి సంబంధించినవిగా స్వీకరించామని అధికారులు తెలిపారు.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**ఆర్జీ3 జి.యం. సుంకర**

**రామగిరి ప్రభాతవార్త**

నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. గురువారం రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని 2వ షిఫ్ట్ (బదిలీ) లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని, రోజుకు సుమారు 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి మట్టి వెలికి తీయాలని, అలాగే సుమారు 12 వేల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి, రవాణా చేయాలని మే, జూన్ వేసవి కాలంలో ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సహాయ



సహకారాలు అందించాలని, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అనంతరం పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను స్వీకరించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, రామిండ్ల మనోహార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అడిషనల్ మేనేజర్ జి.మహేష్ ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**-మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్**

**మంథని ప్రభాతవార్త :**



ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరి అని సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించడం గొప్ప విషయమని మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని బస్సు డిపోలో పని చేస్తున్న కండక్టర్ సల్వాజి సత్యనారాయణ, ఎడిసి పేరం మల్లయ్యల పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. కండక్టర్ సత్యనారాయణ, ఎడిసి మల్లయ్యలు ప్రయాణికులతో, తోటి ఉద్యోగులతో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని కొనియాడారు. రిటైర్ అవుతున్న ఉద్యోగులు తమ కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులకు భోజన కార్యక్రమాలను పదవి విరమణ ఉద్యోగులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెంట్ సుజాత, మెకానికల్ సూపర్ ఇక్బాల్, కార్మిక నాయకుడు కేకే రెడ్డి , వెంగలదాసు ఐలయ్య, దండే సదానందం ,గోపాల్ తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎండల వేళ ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

**-ఉపాధి పనుల వద్ద కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ**



**ముత్తారం, ప్రభాతవార్త:** ఎండల వేళ ఉపాధి కూలీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఒక ప్రకటనలో సూచించారు. శుక్రవారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారం పల్లెలో ఉపాధి హామీ కూలీలకు వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యల నుండి తప్పించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. రోజుకు కనీసం 78 లీటర్ల నీరు తాగాలని, దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగుతూ ఉండాలని తెలిపారు. శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని, సులభంగా అరిగే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసైమని, హెల్త్ అసిస్టెంట్ మిట్ట శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ రాజు కుమార్ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన మాధురికి ఘన సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త:**

పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండల మండల టాపర్‌గా నిలిచిన



దర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని చిక్కుళ్ళ మాధురిని గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ రాపల్లి రాజయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి టాపర్ మాధురికి, ఆమె తల్లికి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపల్లి రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఎంతో గొప్ప స్థాయికి చేరిన వారు ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుంటూ కష్టపడి చదువుకోవాలని అన్నారు. మాధురి మండల స్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో మాధురి ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి అంగన్వాడి పాఠశాలలకు వేసవి సెలవులు

**జూన్ 1నుండి తిరిగి ప్రారంభం**

**మంథని ప్రభాతవార్త:**



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి పాఠశాలలకు నేటి నుండి మే 1 నుండి జూన్ 1 వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. గతంలో 15 రోజులపాటు వేసవి సెలవులు ఉండగా ఈ సంవత్సరం నెలరోజుల పాటు వేసవి సెలవులు పొడిగించారు. అంగన్వాడి పాఠశాలలు నెలరోజుల పాటు మూత బడనున్నాయి. కాగా ప్రతి వారం రోజులకు ఒకసారి అంగన్వాడి టీచర్ తమ స్కూల్ కు వెళ్లి ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సంబంధించిన ఫీడింగ్ పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉంటుంది. సూపర్వైజర్లకు మాత్రం ఈ వేసవి సెలవులు వర్తించవు. వారు యధావిధిగా కార్యాలయానికి వచ్చి వారి విధులను నిర్వహించాల్సి ఉంటుంది. జూన్ 1న అంగన్వాడి పాఠశాలలు ప్రారంభం కాగా తొలి 15 రోజుల పాటు అమ్మబాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో పాఠశాలలకు చిన్నారులను తీసుకువచ్చే విధంగా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సిడిపిఓ పుష్పలత తెలిపారు.

## పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు

**-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్**



**మంథని ప్రభాతవార్త:**

మంథని మున్సిపల్ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించినట్లు మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం రాబోయే వర్షా కాలంలో తీసుకోవలసిన పలు అంశాలతో పాటు పట్టణ అభివృద్ధి కోసం చేయవలసిన పనులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ మనోహార్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం

**రామగిరి ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్న యం. ఎర్రన్న విజయవాడ లోని ఆప్ మేల్ కు పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గురువారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత

**తాసిల్దార్ పర్నాంది సుమన్**

**రామగిరి ప్రభాతవార్త:** అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత అని తాసిల్దార్ పర్నాంది సుమన్ అన్నారు. గురువారం రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల వకీల్ పల్లి ప్లాట్స్ లో పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ సుమన్ తోపాటు ఎంపీడీవో బ్రద్రి శైలజ రాణి, ఏఎస్ఐ స్వామి హాజరై మాట్లాడుతూ చదువుతోనే గౌరవం హోదా కలుగుతాయని సమాజంలో స్త్రీ పాత్ర అద్భుతమని సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా అందరు కలసి మెలసి జీవించాలని ముఖ్యంగా యువత సన్మార్గంలో నడవాలని మత్తుపదార్థాలకు అలవాటు కావొద్దని పేర్కొన్నారు. అలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యంగం వల్లనే ఇప్పుడు అందరు తమ హక్కులను, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందగలు గుతున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీవో సమ్మిరెడ్డి, ఆర్.ఐ, కే. మహేష్, సర్పంచ్ చిందం మహేష్, జిపిఓ వెంకటేశ్వర్లు, మేకల సురేష్, ఎ.ఎన్.ఎం శారద, కారోబార్ పెరుమాండ్ల అభి, ఆశా వర్కర్ శిరీష, సుమలత, విఓ, వనిత, పోషమల్లు, స్వామి, రాజకుమార్, పాల్గొన్నారు.



## విద్యార్థినీలను అభినందించిన సర్పంచ్

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి హైస్కూల్ వి ద్యార్థినీలను సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య గురు వారం అభినం దించారు. పన్నాల అశ్రత, దయపాక జ్యోతిర్మల్, ఎం.రితిక, మంథని వైష్ణవి, నిమ్మల రక్షిత, బూడిద నందిన, అల్లం రిశితలకు శాలువాలు కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బద్రు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన 'బి.ఆర్.పి.ఎల్' క్రికెట్ టోర్నమెంట్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి గ్రామ శివారు మైదానంలో 'భీమ్‌రాజ్‌పల్లి ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు బి.బి.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి ప్రారంభించారు. టాస్ వేసి, టెంకాయ కొట్టి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు.ప్రారంభ మ్యాచ్‌లో లక్ష్మీపూర్, దమ్మన్నపేట జట్లు తలపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గెలుపోటములను సమానంగా స్వీకరించడం క్రీడాస్ఫూర్తి లక్షణమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను ఆరోగ్యవంతులుగా, క్రమశిక్షణ గల వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.విన్నర్‌కు రూ. 10,016/ నగదు బహుమతి (సర్పంచ్ కొలగాని శ్రీలత గంగచారి సౌజన్యంతో), రన్నర్‌కు రూ. 5,116/ నగదు బహుమతి (ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, బి.బి.కె ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మన కుమార్ సౌజన్యంతో) ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలగాని శ్రీలత గంగచారి, బొమ్మన కుమార్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, లక్ష్మీపూర్ సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, లావణ్య తిరుపతి, మహేష్, వార్డు సభ్యులు దీవెన, బాబు, రేవల్లే కొమురయ్య, సాగర్, తిరుపతి రెడ్డి, నాయకులు సింగారపు లచ్చయ్య, మహేష్, జనార్ధన్ తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# తక్కువ తూకం కేసు.. మూసిన రేషన్ షాపు మళ్లీ ఓపెన్

**72 కిలోల బియ్యంలో 4 కిలోలు తక్కు?**

**తనిఖీలతో బయటపడిన అక్రమాలు**

**ఆరు రోజుల్లోనే తిరిగి ప్రారంభం వివాదం**

**అధికారుల వైఖరిపై అనుమానాలు**

గోదావరి ఖని, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రేషన్ బియ్యం పంపిణీపై మరోసారి వివాదం రేగింది. జవహర్‌నగర్‌కు చెందిన ఒక రేషన్ దుకాణంలో తక్కువ తూకం బియ్యం ఇచ్చిన ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఏప్రిల్ 8న ఒక లబ్ధిదారుడికి 72 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 4 కిలోలు తక్కువగా ఇచ్చినట్లు ఫిర్యాదు నమోదైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని బాధితుడు డిప్యూటీ తహసీల్దార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు దుకాణంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మెట్రాలజీ శాఖతో కలిసి తూకం యంత్రాలను పరిశీలించగా అక్రమాలు బయటపడినట్లు సమాచారం.దీంతో సంబంధిత రేషన్ దుకాణాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే, కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే అదే షాపు తిరిగి ప్రారంభం కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా మళ్లీ అనుమతి ఇవ్వడం వెనుక అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఫిర్యాదు చేసిన బాధితుడు ఇంకా ఉన్నతాధికారులను ఆశ్రయిస్తూ న్యాయం కోరుతున్నప్పటికీ, స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యంలో జరుగుతున్న అక్రమాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రామగుండం ప్రాంతంలో కొంతమంది డీలర్లు అవినీతి పద్ధతులకు పాల్పడుతున్నారని, వారికి అండగా కొందరు ప్రభావశీలులు ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో యువకుడికి పునర్జన్మ

**పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్**

**వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో యువకుడికి పునర్జన్మ లభించింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ శుక్రవారం ఆసుపత్రిలో జరిగిన అత్యవసర శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. మంథని పట్టణానికి చెందిన 29 ఏళ్ల యువకుడు ఈ నెల 16 రాత్రి బైక్ పై వెళ్తూ డివైడర్ ను ఢీకొనడంతో కుడి చేయి తీవ్రంగా గాయపడి రక్తస్రావం జరిగిందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడు తనకు ఫోన్ చేయగా హుటాహుటిన ఆసుపత్రికి రమ్మని చెప్పి, జనరల్ సర్జరీ వైద్యురాలు డాక్టర్ విష్ణు చంద్రికను పిలిపించి ప్రాథమిక చికిత్సతో రక్తస్రావాన్ని అరికట్టామని వివరించారు. అనంతరం సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కంది శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో మత్తు వైద్యురాలు డాక్టర్ భవాని సహకారంతో మూడు గంటల పాటు శ్రమించి కండరాలు, నరాలు, రక్త నాళాలను అమర్చుతూ క్లిష్టమైన సర్జరీ నిర్వహించామని తెలిపారు. యువకుడు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## సామూహిక నిరాహార దీక్షలను విజయవంతం చేయండి

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**206 సంఘాలతో ఏర్పడిన టీజీఈజేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5వ తేదీన జిల్లా కేంద్రాములో "సామూహిక నిరాహార దీక్ష" (1) రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు

## 6న స్వయం ఉపాధికి ఎస్సీ కార్పొరేషన్ పథకాల లబ్ధిదారుల ఎంపిక

**ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతి,యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల ఎంపికను మే 6వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలో భాగంగా సుల్తానాబాద్ మండలానికి మొత్తం 17 యూనిట్లు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 8 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (ప్రతి యూనిట్ రూ.1 లక్ష), 4 ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు (ప్రతి యూనిట్ రూ.3 లక్షలు), 1 వ్యవసాయ అనుబంధ పథకం (రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు), 2 పాడి గేదలు (ప్రతి యూనిట్ రూ.2.40 లక్షలు) ఉన్నాయి.ఈ పథకాల కోసం మొత్తం 147 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫారంతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాహనాల కోసం దరఖాస్తు చేసిన వారు డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ లేదా పాడి పశువుల కోసం దరఖాస్తు చేసిన వారు పట్టాదారు పాసుపుస్తకం ప్రతులను జతపరచాలని సూచించారు.అభ్యర్థులు తమ పూర్తి పత్రాలను మే 2వ తేదీలోగా మండల పరిషత్ కార్యాలయం లేదా సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని ఎంపీడీవో తెలిపారు.

## దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

**రామగిరి ప్రభాతవార్త** ఎస్సీ కార్పొరేషన్ లోన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బద్రి శైలజ రాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ దరఖాస్తు తో పాటు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ సెక్టర్ కోసం పట్టాదారు పాసుబుక్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ ఫోటోలు వెంట వెంట తీసుకొని సకాలంలో హాజరు కాగలరని కోరారు.




## వంద శాతం ఫలితాలు అభినందనీయం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి అన్నారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన కేతి శ్రావ్య (544), విష్ణు ప్రియ(539) లతో పాటు విద్యార్థులను బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 39 మంది పరీక్షలు రాయగా 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా 10వ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలే రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు. అత్యంత ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సి ఆర్ పి పురుషోత్తం, సిబ్బంది నాగరాజు, నరసయ్య, లలిత పాల్గొన్నారు.

## నేరెళ్లలో వరి కొనుగోలు కేంద్ర ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త:



ఐకెపి ఆధ్వర్యంలో ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని మరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల, గోవిందు పల్లె, నాగారం గ్రామాల సర్పంచులు బాల గౌడ్, లలిత, చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశురాం,గ్రామానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు విజయవంతానికి, హైదరాబాద్ తరలిన జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సదస్సు గురువారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా నుండి టి పి టి ఎఫ్ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లడం జరిగింది. సదస్సులో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ, విద్యా సదస్సుకు పాఠశాల కమిషనర్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్యఅతిథిలుగా హాజరవుతున్నారని, సదస్సులో నూతన జాతీయ విద్యా విధానంరాజ్యాంగ విలువలు, తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు అనే అంశాలపై మాట్లాడడానికి ప్రధాన వక్తలుగా ప్రొఫెసర్ హర గోపాల్ గారు, ప్రొఫెసర్ చింతకింది కాశీం గారు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్ ప్రసంగిస్తారని అన్నారు



# డంపింగ్ యార్డు వద్దే.. వద్దు.. ప్రజల ప్రాణాలే..ముద్దు..

### నలుగురు రాష్ట్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాణాలను కాపాడినప్పుడే జీవించి ఉన్న ప్రజలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులను అనుభవిస్తారని అలాగే బాధ్యతగల పౌరులుగా తమ విధులను నిర్వర్తిస్తారని అలాంటిది కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సిర్సపల్లి శివారులో నిర్మించతలపెట్టిన డంపింగ్ యార్డు (వేస్ట్ టు ఎనర్జీ) లక్షలాది ప్రజల ప్రాణాలను హరిస్తుందని అలాంటి డంపింగ్ యార్డు వద్దే.. వద్దు అని హుజురాబాద్ ప్రజల ప్రాణాలే ముద్దు అని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గురువారం రాష్ట్రంలోని నలుగురు క్యాబినేట్ మంత్రులకు వినతి పత్రాలు అందజేసారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వడ్లూర్ లక్ష్మణ్‌కుమార్‌లకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వినతి పత్రాలు సమర్పించారు. హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్‌యార్డును తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డు నిర్మాణం వల్ల స్థానిక ప్రజలతో పాటు 20గ్రామాల ప్రజలు నష్టపోయే తీరుతెన్నులను ఆయన వినతి పత్రంలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది కేవలం ఒక ప్రాజెక్టుగా మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, జీవన ప్రమాణాలపై ప్రత్యేక్ష ప్రభావం చూపనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెండు కార్పోరేషన్‌ల పరిదిలోని వందలాది టన్నుల చెత్త, చెదారం పశుపక్షాదుల కలేబరాలు నిల్వ చేయడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు దుర్వాసన, కాలుష్యం పెరగడం, భూగర్బ జలాలు కలుషితం కావడం వల్ల తాగునీటి సమస్యలు తలెత్తడం ఈగలు, దోమల ఉదృతి పెరిగి, వ్యాధులు వ్యాపించడం, పిల్లలు, వృద్దులు, గర్బిణీల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడం పరిసర ప్రాంతాల్లో జీవన పరిణామాలు పడిపోవడం భూముల విలువలు తగ్గిపోవడం, ఈ ప్రాంతానికి వేరే ప్రాంత ప్రజలు వివాహాలు చేసుకుని రావడానికి మొగ్గు చూపరని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన వినతి పత్రంలో సుదీర్ఘమైన అంశాలను వివరించారు. ప్రజల ప్రాణాలను హరించే ఈ డంపింగ్ యార్డు ప్రాజెక్టు హుజురాబాద్ ప్రజలకు వద్దని, మానవత దృక్పథంతో రాజకీయాలకు అతీతంగా తక్షణమే ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం డంపింగ్ యార్డు నిర్మాణం రద్దు జీవోను విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నలుగురు క్యాబినేట్ మంత్రులకు ఇచ్చిన వినతి పత్రంలో తన ఆవేదనను వ్యక్తం చేసారు. హుజురాబాద్ ప్రజల ఆర్యోగం దృష్ట్యా ప్రభుత్వం ప్రజల మనోభావాలను తెలుసుకుని నలబైరోజులుగా ప్రజాస్వామ్యబద్దంగా చేస్తున్న దీక్షలను ప్రభుత్వం రద్దు జీవో విడుదల చేసి విరమింపజేయాలని కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

### అపరిశకృత సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యే

హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను తక్షణమే అర్హులైన పేదలకు కేటాయించాలి. జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో పేదలకు ఇండ్ల పట్టాలు అందజేయాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుల్లో స్థానిక ఎమ్మెల్యేలకు వందశాతం ప్రాధాన్యత ఇవ్వాలి అంటూ హైద్రాబాద్ కార్పోరేషన్ హాల్‌లో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు రెవన్యూ శాఖ పరమైన అంశాలపై జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రులకు విన్నవించారు. గృహాల కేటాయింపుపై మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, జమ్మికుంట, ఇల్లందకుంట మండలంలోని బూజునూర్, కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడురు, మర్రిపల్లిగూడెం గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తయ్యాయని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. వీణవంక మండలం కోర్కల్, మల్లారెడ్డిపల్లి, జమ్మికుంట మండలం విలాసగర్, హుజురాబాద్ పట్టణ శివారులోని డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తయ్యాయని పేదలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. వీణవంక గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ జాతర భూమిని తక్షణమే ప్రభుత్వం దేవదాయశాఖకు ఇవ్వాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని అనేక దీర్ఘకాలిక సమస్యలను అపరిశకృత సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# అడుగు పెట్టాలంటే అగ్గి దూకుతోంది



- తగ్గేదేలే అంటున్న టెంపరేచర్
- కర్ఫ్యూను తలపిస్తున్న రోడ్లు
- భగ్గు మంటున్న ఉష్ణోగ్రతలు
- మండుటెండలకు జనం బేజార్

**మల్యాల/ ప్రభాతవార్త:**

ఎన్నడూ లేని విధంగా ఈ వేసవిలో భానుడి ప్రతాపంతో ఎండలు భగభగ మండిపిస్తున్నాయి, ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకు తగ్గేదేలే అన్నట్లు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి, ఉమ్మడి జిల్లాలో వారం రోజుల నుండి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు దాటి నమోదు కావడం వల్ల ఎండల తీవ్రత పెరిగిపోవడంతో జనం ఇంటి నుండి బయటకు రావడానికి జంకుతున్నారు, ఉదయం10 వరకే భగ్గుమనే ఎండతోపాటు వడగాలులు తోడు కావడం వల్ల ప్రజా రవాణా, వ్యాపారాలు స్తంభించిపోతున్నాయి, అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలలో జన సందడి లేక బోసి పోతున్నాయి, ఒకవైపు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వెథర్ ఆఫీసర్లు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, గ్రామాల్లో వరి కోతలు పనులు ముమ్మరమయ్యాయి, ఈ సమయంలో ఎండలకు తీవ్రం కావడం వల్ల రైతులు ఆరికోస పడుతున్నారు, పూతల పనులు తోపాటు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడం కూడా ఇప్పుడు రైతులకు ముందు నుయ్యి వెనుక గొయ్యిల మారింది, తీవ్రమైన ఎండలతో ఇంటి నుండి అడుగు పెట్టాలంటే అగ్నిగుండంలో కాలు పెట్టినట్లే మారింది, అంతేకాకుండా తీవ్రమైన ఎండలు వడగాలుల మూలంగా నిత్యం జనం సందడి ఉండే పట్టణాలు, పల్లె జనం తో కలకలలాడే పల్లెలన్నీ అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో రవాణా రద్దీగా ఉండే రోడ్లు పల్లెలు భానుడి కర్ఫ్యూ గుప్పిట్లో మసులుతున్నాయి, జన సంచారం ఉండే కేంద్రాలు, పట్టణాలు, గ్రామాలు నిశ్శబ్ద వాతావరణంలో మరో కరోనా లాక్ డౌన్ తలపిస్తుంది, ఇదిలా ఉండగా మండుతున్న ఎండల వల్ల ఇంట్లో ఉన్న కూడా అధిక టెంపరేచర్ వల్ల పలువురుడిహైడ్రేషన్ కి లోనై ఆస్పత్రుల పాలవుతున్నారు, ఇటువంటి సమయంలో ప్రజలు వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు,

## డీసీఎంఎస్ చైర్మన్ రేసులో జగన్మోహన్ రెడ్డి

- పదవి కోసం ప్రయత్నాలు
- కాంగ్రెస్ అధిష్టానం నుంచి సానుకూలం
- మండలానికి దక్కనున్న చైర్మన్ పదవి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ శాఖ సొసైటీ చైర్మన్ రేసులో కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి నిలిచారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటన విడుదల చేయడంతో ఆశావాహుల్లో అసలు చిగురించాయి. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ శాఖ సొసైటీ చైర్మన్ పదవి కోసం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన సెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన నాయకుడిగా ప్రజలతో పాటు పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి వైపే కాంగ్రెస్ అధిష్టానం సైతం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. గతంలో సిరిసిల్ల సెస్ చైర్మన్ గా పదవి కాలంలో రైతుల సమస్యలు పరిష్కరిం చడంలో ముందు భాగం నిలిచాడని పేరున్న జగన్మోహన్ రెడ్డి కి ఈ చైర్మన్ పదవి వస్తుందని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే మొదటగా కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ గా నామినేట్ పదవి దక్కించుకున్న తర్వాత జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ శాఖ సొసైటీ చైర్మన్ పదవి రేసులో నిలుస్తారు. ఇందులో 12 మంది డైరెక్టర్లు ఉండగా, వారితో చైర్మన్ ను ఎన్నుకుంటారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి వైపు జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు లు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. అదేవిధంగా వీటిడే వేములవాడ దేవస్థానం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ ప్రాంతం నుండి చైర్మన్ రేసు లో జగన్మోహన్ రెడ్డి నిలవడం, ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ పురుషోత్తంకు డీఎస్పీగా పదోన్నతి

**బెజ్జూర్ నుంచి డీఎస్పీ వరకు పురుషోత్తం సుదీర్ఘ పోలీస్ ప్రస్థానం**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓగా విధులు నిర్వహిస్తున్న కె. పురుషోత్తం డీఎస్పీగా పదోన్నతి పొందారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 35 మంది ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్ 1 పరిధిలో 20 మందికి, మల్టీ జోన్ 2 పరిధిలో 15 మందికి ఈ పదోన్నతులు లభించాయి. పురుషోత్తం 2002లో ఎస్సై గా బెజ్జూర్‌లో తన మొదటి పోస్టింగ్ ప్రారంభించి, 2012లో సిఐగా పదోన్నతి పొంది బైంసాలో విధులు నిర్వహించారు. అనంతరం 2014లో కాజిపేట, 2017లో నిర్మల్ రూరల్ సిఐగా పనిచేశారు. ఆ తర్వాత ఆదిలాబాద్ సిఐగా, నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ సిఐగా సేవలందించారు. 2025 నుండి పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్.హెచ్.ఓగా కొనసాగుతూ ఇప్పుడు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు. పురుషోత్తంకు పదోన్నతి లభించడం పట్ల పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వైభవంగా నృసింహ జయంతి వేడుకలు

**-స్వామివారికి పూజలు నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకల్ని గురువారం వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో అర్చకులు,వేద పండితులు స్వామివారికి పంచోపనిషత్తులు, రుద్రముతో అభిషేకం,సహస్ర నామార్చన,హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే సాయంత్రం వేళలో స్తంబోద్భవ పూజ నిర్వహించారు.రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నృసింహ జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలి రావడంతో దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారి వైద్య ఖర్చుకు రూ.1.20 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాం నగర్ లో నివాసం ఉంటున్న చిన్నారి రేవల్లి భాను శ్రీ(6) వైద్య ఖర్చుకు రూ1.20 లక్షల ఆర్థిక సహాయం దాతల సహకారంతో అందించారు. చిన్నారిపై ఏప్రిల్ 22వ తేదీన గోడ కూలడంతో ఒక కాలు కింది భాగం నుజ్జునుజ్జు అయింది. దీంతో కరీంనగర్‌లోని హంస ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, వార్డు సభ్యులు అల్లి రమేష్ ,బత్తిని ప్రశాంత్, పున్నం మనితేజాలు కలిసి ఈ పాప పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియాలో భారీ ప్రచారం నిర్వహించారు. దీంతో స్పందించిన దాతలు తమకు తోచిన విధంగా గూగుల్, పే ఫోన్ పే ద్వారా అందించారు. హంస ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలు అవని భరద్వాజ్ ఆధ్వర్యంలో ఈ చికిత్స విజయవంతం అయ్యింది. దీంతో గురువారం కరీంనగర్ కు వెళ్లి సర్పంచ్,వార్డు సభ్యులు పరామర్శించారు. దాతల సహకారంతో వచ్చిన విరాళాల డబ్బులను మరో వారం రోజుల తర్వాత కాలుకు ఇంకో ఆపరేషన్ ఉండగా రాంనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరి, గతంలో ఇక్కడ పనిచేసే గోదావరిఖనిలో ఉంటున్న మరో ప్రధానోపాధ్యా యురాలు మోత్కూరి సుభాషిని లు మరో వారంలో జరగనున్న కాలు ఆపరేషన్ కు నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా సెంటినరీ కాలనీ నివాసం ఉంటున్న బోరు బావులు వేయించే మోటం రమేష్ ఈ అమ్మాయి చికిత్స కొరకు కోఆర్డినేషన్ చేయడం విశేషం.హంస ప్రైవేట్ వైద్యశాల మేనేజ్మెంట్ సూదగోని రాజేష్ కుమార్, స్థానికులు కొండా శంకర్, మేడకొండ రవి అమ్మాయి తల్లి రేవెల్లె స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## కలిసి పోరాడుదాం.... లక్ష్యాన్ని సాధిద్దాం

### -- 39 వ రోజుకు చేరిన డంపింగ్ యార్డ్ రద్దు నిరసన దీక్ష

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రజల జీవితాలకు ముప్పు వాటిల్లే, పర్యావరణాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాకుండా ఉండేందుకు అందరం కలిసి పోరాడుదాం అని.... కలిసికట్టుగా లక్ష్యాన్ని సాధిద్దామని హుజురాబాద్ పోచమ్మ కమిటీ అండ్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ రద్దు కోసం చేస్తున్న నిరసన దీక్ష 39వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ విషయంలో ప్రభుత్వం పట్టుదలకు పోకుండా ప్రజల ఆకాంక్షను గుర్తించి రద్దు చేయాలన్నారు. ప్రజలు కోరికను రాజకీయ దృష్టితో చూడకుండా, ఎవరికి మేలు కలుగుతుందని కాకుండా ప్రజలకు కష్టం కాకూడదని ఆలోచించి రద్దు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలకల ఈశ్వర్ రెడ్డి, బండ శ్రీనివాస్, రత్నం, తులసి లక్ష్మణమూర్తి, సొల్లు మోహన్, నడిగొట్టి రమేష్, బూసారపు శంకర్, కొలిపాక సమ్మయ్య, చింత శ్రీనివాస్, బూమ్ సాయి, సాయి కృష్ణ, బండ సంపత్, గంగిశెట్టి రాజు, జనార్దన్, సబ్బని రమేష్, తొర్రి అశోక్, కొలిపాక రమేష్, చల్లూరి రఘు చారి, బోరగాల సురేష్, పంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డంపింగ్ యార్డ్ పై అఖిలపక్ష సమావేశం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఈనెల 1వ తేదీ శుక్రవారం రోజున అఖిలపక్ష సమావేశం హుజురాబాద్ పట్టణంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం ఐదు గంటలకు ఏర్పాటు చేసినట్లు డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు జరుగుతున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం 40 రోజులు అవుతున్నప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిస్పందన రావడం లేదని దీనిపై చర్చించడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్నారు. భవిష్యత్ కార్యాచరణ పై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, అన్ని పార్టీల కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల మండల, పట్టణ అధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, ప్రజా సంఘాల నాయకులు, ఇతర సంఘాల బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరై చర్చల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా కిషన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బి. కిషన్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న సయ్యద్ ముసబ్ అహ్మద్ ను హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్ సెక్రటేరియట్ సిపిడీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న బి. కిషన్ ను హుజురాబాద్ కు బదిలీ చేసింది.

## ఎంపిడిఓ ను సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్.......

.వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం మల్లా రెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించి ప్రతిష్టమొత్సవం గావించబడిన శ్రీ సీతారామంజనేయ దేవాలయన్ని స్థానిక ఇంచార్జి ఎంపిడిఓ కె.శ్రీధర్ తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు గురువారం దర్శించుకోవడానికి రాగా మాజీ సర్పంచ్,ఆలయ కమిటీ చైర్మన్ మేకల ఎల్లారెడ్డి,ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రతినిధి పల్లెర్ల కిరణ్ లు వారికి మెమెంటో అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సొసైటీ లకు నామినేటెడ్ పోస్టులు రద్దుపరచాలి...

### మాజీ విండో డైరెక్టర్.

.వీణ వంక,ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో నామినేటెడ్ పోస్టులను రద్దు పరచి ,ఎన్నికల ద్వారా వినే సొసైటీ లకు పాలక వర్గాలను ఏర్పాటు చేయడమే సరైన పద్ధతిని వీణ వంక ప్రాథమిక వ్యవసాయ సంఘం డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరాడు. నామినేటెడ్ పాలక వర్గంలో రైతులు రుణాలు మంజూరు,ఎరువుల విక్రయా ల్లో,పాలక వర్గ అవకతవకల పై ప్రశ్నించే స్వేచ ఉండదని, కావున రైతుల ద్వారా ఎన్నుకొనే పాలక వర్గాల అవకతవకల పై స్వేచ ఉంటుందని,నామినేటెడ్ పద్ధతిని రద్దు చేసి రైతు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరాడు.

## ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారం కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటులోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ సత్యనారాయణ, సిఎస్సై ఎస్సై డి. శ్రీనివాస్, ఏ ఆర్ విభాగం నుండి సర్దార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీసు స్టేషన్ ఏఎస్సై




ఖాజా జమాలుద్దీన్ , ఏఆర్ విభాగం ఎస్సై పి లక్ష్మయ్య , కొత్తపల్లి పోలీసు స్టేషన్ ఏఎస్సై హెచ్. వెంకటరమణ , ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు.

కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏడుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) కిరణ్ కుమార్ , కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడల సురేందర్ ఆర్ ఎస్సై తిరుపతి, ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం మరో గొప్ప అవకాశం కల్పించిందని, పెండింగ్లో ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) ఫీజుల చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక



ఉత్తర్వులు జారీ చేసినట్లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఎల్ఆర్ఎస్ 2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ వెసులుబాటు ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు. 2026 మే 1 నుంచి జులై 31వ తేదీ వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాధారణ మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిస్తూనే, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకొని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమానులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని ఆయన తెలిపారు.

## మండల టాపర్లను అభినందించిన విద్యాధికారి.

వీణవంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం లోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో



అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ గా ఎలుక పెల్లి విష్ణును,చల్లూరు ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియా స్కూల్ లో చదివి పదవ తరగతి లో 584 మార్కులు సాధించిన ఎ.వర్షిత,ఎం సాన్విత లు మండల టాపర్ గా,ఎస్ లక్ష్మీ ౖ 582 మార్కులు సాధించి రెండవ స్థానంలో అదే విధంగా బి.అమూల్య,జి.ప్రదీపు లు 581 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు.కాగా గురువారం మండల విద్యాధికారి ఎస్.శోభారాణి వారిని అభినందించారు.

## రైతుకు ఇబ్బంది కలుగనియ్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్నివిధాలా ఆదుకుంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం బొమ్మకల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా రుణమాఫీ,రైతు భరోసా,సన్నాలకు బోనస్, అనేక రకాలుగా రైతులను ఆదుకోవడం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈవో రమేష్, కార్పొరేటర్లు గాదె రూప శ్రీనివాస్,మేకల వెంకటేష్, నాయకులు కాంరెడ్డి రాంరెడ్డి,బీరం ఆంజనేయులు,కపిల్ మాధవ్,శ్రీధర్ రెడ్డి,రాజి రెడ్డి, వెంకటేష్, సాయిని తిరుపతి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ పదవీ విరమణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో అంగన్వాడి కేంద్రం 2 లో టీచర్ గా పని చేసిన పెంటం విజయలక్ష్మి ౖ గురువారం రోజున పదవీ విరమణ పొందారు. వీరు విజయలక్ష్మి ౖ 1999 మార్చిలో అపాయింట్ పొంది ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా సర్పంచ్ బోయిని రమేష్పాల్గొని అంగన్వాడీ టీచర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటి అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూదరి పరశురాములు , పచ్చిమట్ల శ్రీనివాస్ ,అదేవిధంగా మాజీ సర్పంచులు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చెప్యాల రమ,



నారాయణరెడ్డి, అచ్చ సారవ్వ, రవి, ఆశా కార్యకర్తలు బోయిని సునీత, దోస పుష్పలత, గ్రామ పెద్దలు తాడ మాధవరెడ్డి, బండి నారా యణరెడ్డి, సున్నం అంజిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కుల బాబు, స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోయిని కొమరయ్య, పాల్గొన్నారు.

# మర్రిపల్లిగూడెం కాకతీయ విద్యాలయం విజయకేతనం:

**100శాతం ఉత్తీర్ణతతో మెరిసిన విద్యార్థులు**

**572 మార్కులతో వంగ రోహిత్ మండల మూడో స్థానం:**

**ప్రిన్సిపాల్ రామ్మూర్తి హర్షం**

**పుష్పగుచ్ఛాలతో విద్యార్థులను అభినందించిన డీఈవో గిరిరాజ్ గౌడ్**

కమలాపూర్: ప్రభాతవార్త

.కమలాపూర్: "కష్టేఫలి" అనే నానుడిని నిజం చేస్తూ కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం కాకతీయ విద్యాలయం పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన 23 మంది విద్యార్థులు 23 మంది ఉత్తీర్ణులై నూటికి నూరు శాతం ఫలితాలతో పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.ఈ విజయంలో పాఠశాల విద్యార్థి వంగ రోహిత్ 572/600 మార్కులతో మండల స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. "గెలుపు అనేది గమ్యం కాదు, ప్రయాణం" అన్నట్టుగా రోహిత్ చూపిన పట్టుదలకు ఈ ర్యాంకు నిదర్శనంగా నిలిచింది. అతనితో పాటు సల్వాల నేహా 556, పోరండ్ల జాహ్నవి 553, బూర సిరి చందన 533, పాక స్నేహాంజలి 533, తెప్ప శరణ్య 528, నానవేని మీనాక్షి 524, వంతడుపుల గణేష్ 517, తుమ్మల సంజు 515, సల్వాల సౌమ్య 505 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల బోధనా ప్రమాణాలకు అద్దం పడుతోంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఈ విజయం ఒక్కరోజులో వచ్చింది కాదు. ఉపాధ్యాయుల దీక్ష, విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల త్యాగం కలిస్తేనే ఇలాంటి ఫలితం వస్తుంది. మండల స్థాయిలో ర్యాంకు సాధించిన వంగ రోహిత్‌కు, 500 పైగా మార్కులు తెచ్చుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి నా హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు."విద్య అనేది చీకటిని పారద్రోలే దీపం. మా పిల్లలు ఆ దీపాన్ని వెలిగించారు. ఈ ఫలితం మా బాధ్యతను మరింత పెంచింది. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, "గురువు చూపిన బాటలో నడిస్తే విజయం తథ్యం" అని నిరూపించిన ఉపాధ్యాయ బృందానికి, పిల్లల కోసం రాత్రింబవళ్లు శ్రమించిన తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**డీఈవో ప్రశంసలు: పుష్పగుచ్ఛాలతో సత్కారం**

కాకతీయ విద్యాలయం సాధించిన అద్భుత ఫలితాలపై హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. 100!! ఉత్తీర్ణత సాధించడంతో పాటు పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో గిరిరాజ్ గౌడ్, 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. "ఇలాంటి ఫలితాలు ఇతర పాఠశాలలకు స్ఫూర్తిదాయకం. ఉపాధ్యాయుల సమిష్టి కృషి, యాజమాన్యం ప్రోత్సాహం ఉంటే ఏ పాఠశాల అయినా ఉన్నత శిఖరాలను అధిరోహించగలదు" అని డీఈవో పేర్కొన్నారు.పాఠశాల సాధించిన 100!! ఉత్తీర్ణతపై గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. "చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకున్నట్టు" కాకుండా ఫలితాలతో తమ సత్తా చాటిన కాకతీయ విద్యాలయం ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. ఉత్తీర్ణులైన విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గ్రామ పెద్దలు, విద్యావేత్తలు ఆకాంక్షి ంచారు.



## నాయిని చెరువు మత్తడిని ఇరిగేషన్

### డిఈ తో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు మత్తడినీ గురువారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఇరిగేషన్ డిఈ, మున్సిపల్ ఏఈ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా జమ్మికుంట పట్టణం నుండి వస్తున్నటువంటి వరదనీరు పట్టణ పరిధిలోని నాయిని చెరువు వద్ద ఉన్నటువంటి చెరువు మత్తడి చేరుకునేసరికి అప్పటికి చెరువు నిండి మత్తడి ప్రవహిస్తున్న సమయంలో వరద నీరుకు అడ్డుగా ప్రవహించడం వల్ల వరద నీరు మత్తడి వైపు నెమ్మదిగా ప్రవహించడం జరుగుతుందని తద్వారా చెరువు సంబంధిత పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గృహ నివాసులకు వరద నీరు ఇబ్బంది కలిగించేలా ఉంటుందని తెలిపారు.చెరువు మత్తడి నీరు, వరద నీరు వేరువేరుగా వెళ్ళడం కోసం ఒక రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం సందర్శించడం జరిగిందని తెలిపారు.

**జమ్మికుంట రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన పులి వెంకట్...**

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;జమ్మికుంట పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో గురువారం జమ్మికుంట రూరల్ సీఐగా పులి వెంకట్ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు రూరల్ సీఐగా విధులు నిర్వహించిన లక్ష్మీ ్మనారాయణ బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో పులి వెంకట్ ను జమ్మికుంట రూరల్ సీఐగా బదిలీ చేయగా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ పులి వెంకట మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. బాధ్యతలు స్వీకరించిన పులి వెంకట్ ను పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్'పై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు...**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ గారి ఆధ్వర్యంలో,టీఎల్ఎఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ,వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు.ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఎంసి శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు, శరత్ పలువురు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భాస్కర్ మాట్లాడుతూ రెండు గ్లాసుల విధానాన్ని విడనాడి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే ఐకమత్యంతో ఉండాలని కోరారు. కులం పేరుతో దూషించినట్లైతే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ దార సురేష్, అర్ ఐ రంజిత్ రెడ్డి, ఏఓ సూర్యనారాయణ లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్'పై అవగాహన సదస్సు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో, టీఎల్ఎఫ్ అధ్యక్షతన జరిగిన



ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ, వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు, శరత్ పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చెల్పూర్ గ్రామ సర్పంచ్ ఘన సన్మానం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు గురువారం అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరాలని జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు కృంగిపోకుండా మళ్లీ వచ్చే సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత కావాలని దానికి అనుగుణంగా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు 72 మంది హాజరుకాగా 69 మంది ఉత్తీర్ణులయ్యారని, జి. చరణ్ 600కు 561 మార్కులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు పంజాల జ్యోతి, కంకల భాగ్యలక్ష్మి ్మ, మొలుగూరి మొగిలయ్య, భారతమ్మ, ఎండి రహీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి రవి, శనిగరం జైపాల్, సాయి, సాత్విక్, బిజెపి నాయకులు కొన్ని ప్రవీణ్, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

**సీసీ కెమెరాల నిర్వహణ మనందరి బాధ్యత**

**మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్**

రామగిరి ప్రభాతవార్త:




నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని, సీసీ కెమెరాల నిర్వహణ మనందరి బాధ్యత అని మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ అన్నారు. గురువారం రామగిరి మండలం రామయ్య పల్లె (బుధవారం పేట) మెయిన్ రోడ్డు స్వర్గీయ శ్రీపాద రావు విగ్రహం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు అందిస్తా యని ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమని ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని అన్నారు. నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పెద్ద పెద్ద నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతీవ్యక్తి కోరుకునేది సంతృప్తికరమైన జీవనం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

"ఉద్యోగ విరమణ అనంతరం ప్రతీవ్యక్తి కోరుకునేది సంతృప్తికరమైన జీవనమని" విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ ఆచార్యులు, సెల్ఫ్‌ఫైనాన్సు కోర్సుల సంచాలకులు ఆచార్య కె.అయిలయ్య పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం సెల్ఫ్‌ఫైనాన్సు కోర్సులవిభాగంలో సూపరింటెండెంట్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్.రాజును గురువారం ఉదయం సంచాలకుల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్, ఆడిట్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్ లింగంపల్లి రాము పాల్గొన్నారు. శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య అయిలయ్య మాట్లాడుతూ ఉద్యోగ జీవితం అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. మంచి ఆలోచనలతో జీవిస్తే ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ ఆర్. శ్రీలతాదేవి, పర్యవేక్షకులు ఎం.భాస్కర్, ఎస్.కృష్ణమూర్తి, ఆర్.ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్లు ఎస్.మహర్షి, జి.రాజు, రాములు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## శాసనమండలిని రద్దు చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆర్థిక క్రమశిక్షణలో భాగంగా శాసనమండలిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల విధానాన్ని రద్దు చేయడమే కాదు శాసనసభ్యుల జీతాలను కూడా తగ్గించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి కి సూచించారు. దేశంలో కేవలం ఆరు రాష్ట్రాలలో మాత్రమే శాసనమండలి ఉన్నది కానీ తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రాలకి శాసనమండలి, ప్రభుత్వ సలహాదారులు లాంటి వ్యవస్థల వలన రాష్ట్ర ఖజానాపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుంది అలాగే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్కొక్క శాసనసభ్యుడికి శాసనసభ్యుడికి 2.75 లక్షల రూపాయల వేతనాలు ఎందుకు చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. శాసనమండలి, ప్రభుత్వ సలహాదారుల పదవులు రాజకీయ పునరావాస కేంద్రాలుగాను ఆర్థిక భారంగాను మారినాయి కాబట్టి ఆ రెండు వ్యవస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం రెండు కలిసి దరిదాపు పదిలక్షల కోట్ల రూపాయలకి పైగాఅప్పులు చేశాయి కాబట్టి రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించడానికి మండలి, సలహాదారుల వ్యవస్థలను రద్దు చేయడంతో పాటు శాసనసభ్యులు జీతాలను తగ్గిస్తే రాష్ట్రంలో మహాలక్ష్మీ గ్యారెంటీని వృద్ధుల పెన్షన్ పెంపు లాంటి పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయగలుగుతారని అభిప్రాయపడ్డారు.

## మే డే పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పొత్తూరు గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోహమాలి సంఘం కార్మికులతో 140 వసంతాల మే డే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు గురువారం మాట్లాడుతూ హమాలీలకు జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒకే విధమైన ధరను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణయించాలని కోరారు. అమలు చెయ్యాలని, మే 1న ఏఐటీయూసీ కార్మిక భవన్ సిరిసిల్లలో జరిగే మే డే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో భూంపెల్లి భూంరెడ్డి, రాజయ్య, బాలయ్య, మొండయ్య, బీరయ్య, రాములు తర హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ బుచ్చయ్య పటేల్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రామయ్యపల్లె (బుధవారం పేట) గ్రామానికి చెందిన మాయ బాలమల్లు కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ పరామర్శించారు. బాలమల్లు గొర్రెలు మేపడానికి వెళ్లి వడదెబ్బకు గురికాగా కరీంనగర్‌లోని కియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం ఆర్ జి త్రీ జి.ఎం.కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఏరియా సర్వే అధికారి డి.జనార్ధనరెడ్డి, సివిల్ విభాగం జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్.రాధాకిషన్ రావు, లను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తోపాటు అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన వీరు సంస్థ పట్ల విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజేంద్ర కుమార్, షబ్బీరుద్దీన్, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, రవి చరణ్ తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఇస్కాన్ మందిరంలో నరసింహ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామంలోని ఇస్కాన్ జగన్నాథ మందిరంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఆవిర్భావ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. హరినామ సంకీర్తనతో వేడుకలు ప్రారంభమై శ్రీ నరసింహ స్వామి యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరికథ హైదరాబాద్ ఇస్కాన్ అత్తాపూర్ ఆలయం అధ్యక్షుడు సచినందన్ హరి ప్రభు నరసింహ ఆవిర్భావం అవతరణ హిరణ్యకశిపుని చంపడం, భక్తులను కాపాడడం భగవత్తత్వం గురించి ప్రవచనం భక్తులకు తెలియజేశారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇస్కాన్ మేనేజర్ శ్రీ ప్రాణనాథ్ అచ్యుత దాస్, రాధా గోపేశ్వరి దాస్, బలరామ్ ప్రభు, భక్త కన్న ప్రభు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకురావడమే మా లక్ష్యం

**సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**సిరిసిల్ల టౌన్-నప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారుల్లో భద్రతాపరమైన అవగాహనను పెంపొందించే లక్ష్యంతో మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 సర్కిళ్లలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సర్కిల్లోని ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ భద్రతకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ లైన్ల నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టి, వినియోగదారులకు అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రజలకు ,రైతులకు విద్యుత్ భద్రతపై సమగ్ర అవగాహన కల్పించాలని సీఎండీ ఆదేశించారు. సమావేశాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా భద్రతా ప్రమాణాలపై పూర్తి అవగాహన కలిగించాలన్నారు .విద్యుత్ ప్రమాదాలు అధికశాతం నిర్లక్ష్యం, అజాగ్రత్త , అవగాహన లేకపోవడం వల్లనే సంభవిస్తున్నాయని ఆయన వ్యక్తం చేశారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రతి ప్రమాదాన్నీ పూర్తిగా నివారించవచ్చు అన్నారు . ఏమైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1912 కు వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు సీఎండీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ఎస్ఈ టి . వేణు మాధవ్ , ఎస్.ఈ డి.పి.ఈ పి. శ్రీకాంత్, డి.ఈ లు , రమణ , అంజయ్య , రమణ రెడ్డి , ఏ.డి.ఈ , ఏ .ఈ లు , తదితరులు పాల్గొన్నారు .

## జూనియర్ అసిస్టెంట్ మల్లయ్య కి ఆత్మీయ వీడ్కోలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న మల్లయ్య ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మీ సేవలు మరువమని, పదవి విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది , మల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.